epaper.samayamdaily.net
APTEL/2006/18267

STV SAMAYAM

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక



సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 80 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 4 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




# వెనెజులాపై అమెరికా దాడి

## తీవ్రంగా స్పందించిన ఐక్యరాజ్యసమితి

- వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా
- సైనిక స్థావరంపై దాడి చేసి మదురో దంపతులను బంధించిన యూఎస్ దళాలు
- అమెరికా చర్యపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన, అభ్యంతరం
- ఇది ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుందని హెచ్చరించిన యూఎన్ చీఫ్
- నార్కో టెర్రరిజం కేసులో మదురోను న్యూయార్క్‌కు తరలిస్తున్న అమెరికా


5

వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బందీగా పట్టుకోవడంపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చేపట్టిన ఈ సైనిక చర్య ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుందని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ హెచ్చరించారు. ఈ పరిణామం అంతర్జాతీయ చట్టాలను గౌరవించకపోవడమేనని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.



## పేదలకు అండగా నిలవడమే లక్ష్యం

అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి 2



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం
అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి 2



# వాడీవేడిగా..

## మూడోరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యే ప్రస్తావన ■ చనాక కోరాట నిర్వాసిత సమస్యలపై పాయల శంకర్ వెల్లడి



**హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు శనివారం ప్రారంభం అయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా నీటిపారుదల ప్రాజెక్టులు, నిర్వాసిత రైతులకు పరిహారం, సాగునీటి సౌకర్యాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు బీజేపీ ఎమ్మెల్యేలు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతుల సమస్యలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సభలో లేవనెత్తారు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2 లో

### అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేల గాఢ నిద్ర

- ఎమ్మెల్యేలు పాల్వాయి, ధన్‌పాల్, పవర్‌కునుకు
- వైరల్‌గా మారిన వీడియోలు..

2



# ఈసారి 225

## నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మళ్లీ కదలిక

జనగణన, మహిళా రిజర్వేషన్ బిల్లు కొలిక్కి వస్తుండంతో పునర్విభజనకు మార్గం సుగమం



- రాష్ట్రంలో అదనంగా 50 అసెంబ్లీ నియోజకవర్గాలు
- 2026 నాటికి పునర్విభజన కార్యరూపం అంచనా
- అసెంబ్లీ సీట్లు పెరగనుండటంతో నూతనోత్సాహం

**అమరావతి:** రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలు కేటాయించారు. తెలంగాణకు 117 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాలు వచ్చాయి. అయితే అప్పటి నుంచి జనగణన జరగకపోవడం, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం ఆలస్యం కావడం వంటి కారణాలతో

మిగతా 5 లో

### పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలం

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టం
ముఖ్యమంత్రి చంద్రబాబు 5

# కొండగట్టు పునర్జన్మనిచ్చింది

అంజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ■ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




**జగిత్యాల:** ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కల్యాణ్ శనివారం ఉదయం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ. 35.19 కోట్ల

మిగతా 2 లో

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఎదురు కాల్పుల్లో 14మంది నక్సల్స్ హతం



2

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 14 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు.

## ఆగని దాడులు

- బంగ్లాలో వరుస దాడుల్లో హిందువుల హతం
- తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

2





## మావోయిస్టుల కీలక నేతలు సరెండర్

- బార్సే దేవా, కంకణాల రాజిరెడ్డి లొంగుబాటు
- మరో 20మంది నక్సలైట్లు కూడా..

## డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

2





## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయి-ంలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి.

## మావోయిస్టుల కీలక నేతలు సరెండర్

**బార్సే దేవా, కంకణాల రాజిరెడ్డి లొంగుబాటు**

**మరో 20మంది నక్సలైట్లు కూడా..**




**హైదరాబాద్, జనవరి 3:** మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. ఈూబఖీ 8, నాలుగు బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, మిగతా సభ్యులకు రూ.లక్ష రివార్డు ఉంది. రూ.1.80 కోట్ల రివార్డు లొంగిపోయిన మావోయిస్టులకు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మిగిలి ఉన్నారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నాం అని డీజీపీ తెలిపారు.

## అసెంబ్లీ వద్ద హైటెన్షన్..

**సోయా పంట కొనుగోలు చేయట్లేదని రైతుల ఆందోళన**

**అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద అదిలాబాద్ రైతులు హడావుడి..**

**సోయాబీన్ పంటను కొనుగోలు చేయడం లేదని ఆవేదన..**

**మంత్రిని కలుస్తామన్న రైతులు.. ఐదుగురికే పర్మిషన్ ఇచ్చిన పోలీసులు..**

**హైదరాబాద్, జనవరి 3:** అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద అదిలాబాద్ రైతులు హడావుడి చేశారు. అసెంబ్లీ లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అధిక వర్షపాతం కారణంగా సోయా బీన్ పంటకు నష్టం వాటిల్లింది. రంగు మారిందని సోయా బీన్ పంటను కొనుగోలు చేయడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా రైతులం మంత్రిని కలవడానికి వచ్చామని పేర్కొన్నారు. కేవలం ఐదుగురు రైతులను మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు తేల్చి చెప్పారు.అయితే, 2,80,000 క్వింటాల్ కి పైగా సోయాబీన్ పంటను కొనుగోలు చేయాల్సి ఉంది.. రైతుల దగ్గర నిలువ ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 24,000 మంది రైతులు 72 ఎకరాలలో సోయా బీన్ సాగు చేశారు. 4,32,000 క్వింటాల దిగుబడి వస్తుందని అంచనా కానీ అంతకంటే ఎక్కువనే వచ్చింది. 6, 280 మంది రైతుల వద్ద 1,64,000 క్వింటల్ పంట ప్రభుత్వం కొనుగోలు చేసింది. వచ్చిన రైతులందరినీ పంపిస్తేనే లోపలికి వెళ్తామని రైతులు తెలిపారు. పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు.

# మూడోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

కోట్లాది రూపాయల విలువ చేసే భూములకు లక్షల రూపాయలే పరిహారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. పదేళ్లు అయ్యిందన్నారు. నీళ్లు రాలేదని.. పరిహారం రాలేదని ఆదిలాబాద్ రైతులు పాదయాత్రగా హైదరాబాద్‌కు వచ్చారని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి వెంటనే భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జైనాథ్‌పూర్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని... ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రిని కలిసినా్ఢ ÷ళ్లు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రెండు మండలాల్లో సాగునీరు అందుతుందన్నారు. రైతులకు భారీ లాభం



చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ డిమాండ్ చేశారు. అలాగే ప్రిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణకు రూ.2,000 కోట్లు కేటాయించాలని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు వేల కోట్లు విడుదల చేస్తేనే నిజాంసాగర్ కాలువల ఆధునీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, స్వరాష్ట్రంలోనూ నిజామాబాద్ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ మంత్రి నవ్వుతూనే ఉన్నారని, కానీ సమస్యలపై స్పష్టమైన చర్యలు లేవని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే ÷డి రాకేష్ రెడ్డి ఆరోపించారు.

## అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేల గాఢ నిద్ర

**ఎమ్మెల్యేలు పాల్వాయి, ధన్‌పాల్, పవర్‌కునుకు**

**వైరల్‌గా మారిన వీడియోలు.. విమర్శలు**

**హైదరాబాద్, జనవరి 3:** అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తుండగా, బీజేపీ ఎమ్మెల్యేలు నిద్రపోయారు. బీజేపీ శాసనసభ్యులు నిద్రపోతున్న విజువల్స్ లైవ్ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ గుప్తా, సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ స్లీపింగ్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. శనివారం కృష్ణా, గోదావరి నదీ జలాలపై రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఓవైపు అత్యంత కీలకమైన పీపీటీ జరుగుతుంటే.. మరోవైపు బీజేపీ ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పవర్ రామారావు పటేల్ ముగ్గురూ గాఢ నిద్రలోకి జారుకున్నారు. అసెంబ్లీని లైవ్ చూసిన అందరూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ప్రజా సమస్యలు



ప్రస్తావించాల్సిన చట్ట సభల్లో నిద్రపోవడం ఏంటని నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ సంఘటనపై చాలా మంది సామాజిక మాధ్యమాల్లో విమర్శలు, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కేంద్రంగా చట్టసభలో ప్రజా సమస్యలు చర్చాల్సిన సన్నివేశంలో ప్రతినిధులు నిద్రపోవడం యేదైనా సరైన ప్రవర్తనేనా అన్న ప్రశ్నలను సంధిస్తున్నారు. రాష్ట్రం అంతా లైవ్‌లో సాగునీటి ప్రాజెక్టుల ప్రెజెంటేషన్ చూస్తుంటే ఎమ్మెల్యేలు ప్రత్యక్షంగా సభలో ఉండి నిద్రపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

**పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డ సుధీర్ రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 3:** నగరంలోని నానక్‌రామ్‌గూడలో శనివారం ఈగల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని చెక్ చేశారు. ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ-అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

**అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు**

**అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 3:** పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82



లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధి చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్దరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

**అందెశ్రీ కొడుకుకు ప్రభుత్వం ఉద్యోగం**

ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో శనివారం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం**

**అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 3:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. తమ ప్రభుత్వంలో భేషజాలకు వెళ్లకుండా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తీ చేస్తున్నామని అన్నారు మంత్రి పొంగులేటి. గత పాలకులు పదేళ్లు కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తీ చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి. పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇళ్ళు మంజూరు




చేశామని అన్నారు పొంగులేటి. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని అన్నారు పొంగులేటి.

## కొండగట్టు పునర్జన్మనిచ్చింది

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**జగిత్యాల, జనవరి 3:** ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కల్యాణ్‌శనివారం ఉదయం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవ స్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కల్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తా' అని పవన్ అన్నారు. గతంలో దర్శనానికి వచ్చిన ప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు. గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు



సహాయం చేస్తామని పవన్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ కృతజతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో ఏపీ కృష్ణాజలాల జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఏపీ
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సీఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, జనవరి 3:** బీఆర్ఎస్ హయాంలోనే ఏపీ నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# పాలమూరుపై ఇరు పార్టీల దొంగాట

### కేసీఆర్, రేవంత్ తీరులపై మండిపడ్డ అరుణ



**హైదరాబాద్, జనవరి 3:** పాలమూరు జిల్లాను కేసీఆర్, రేవంత్ రెడ్డి రాజకీయాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ విమర్శించింది. పాలమూరు ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ఇద్దరికీ లేదు.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లతో ఒకరిపై ఒకరు నేపం నెట్టుకునే ప్రయత్నం తప్ప ఏం లేదు.. కేసీఆర్, రేవంత్ రెడ్డిలు ఇద్దరు పాలమూరు ప్రజలకు నష్టం చేసిన వారేనని మండిపడింది. జూరాల నుంచి నీళ్లు తీసుకోవాలని అనేక సార్లు చెప్పడం జరిగింది.. పాలమూరు రైతులతో ఆట ఆడుతున్నారని ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. ఇక, మాయ మాటలతో, మోసం చేసి.. మరోసారి అధికారంలోకి రావాలని కేసీఆర్ నాటకాలు ఆడుతున్నారని డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేసారు. తప్పులను వాళ్ళపై నెట్టి తప్పించుకోవాలని కాంగ్రెస్ నాటకం ఆడుతుంది. ఇద్దరు ఆడుతున్న నాటకంలో పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.. పాలమూరు ప్రజలను పదేళ్లు కేసీఆర్ మోసం చేశారనే.. ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారు.. జూరాల అప్రోచ్ అయితేనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని చెప్పుకొచ్చింది. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడానికి ఒక అడుగు కూడా ముందుకు పడటం లేదు.. డిండి ప్రాజెక్టుకి నీళ్ళు తీసుకెళ్లడంతో పాలమూరు ప్రజలకు అన్యాయం జరుగుతుందని బీజేపీ ఎంపీ అరుణ తెలిపింది. అయితే, పోటీలు పడి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు.. దాని ఔట్ కమ్ ఏంటి? అని డీకే అరుణ ప్రశ్నించింది. డిండి ప్రాజెక్టుకి నీళ్ళు తీసుకెళ్ళడాన్ని గతంలో పార్టీలకు అతీతంగా వ్యతిరేకించడం జరిగింది.. జూరాల నీళ్లు తీసుకుని పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ ఆఖభీ టెకాప్ చేయండి అని సూచించింది. ఇంతకు ముందు చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కల్వకుర్తిలో కలపండి లేదా నాగర్ కర్నూల్, నల్గొండ అని దాని పేరు పెట్టండి అని కోరింది. అందులో పాలమూరు- రంగారెడ్డి రెండు లేవు.. పాలమూరు ప్రాంత ఎమ్మెల్యేలు ఎందుకు నోర్లకు ఎ÷-లాస్టర్ వేసుకున్నారని అడిగింది. డిండికి నీళ్ళు తీసుకెళ్తుంటే నోర్లు మూసుకొని, చోద్యం చూస్తున్నారంటూ మండిపడింది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ పై ఎందుకు రివ్యూలు పెట్టడం లేదని డీకే అరుణ ప్రశ్నించారు. అలాగే, రివ్యూలకు నన్ను ఆహ్వానించడం లేదు.. కలిసి నిర్ణయం తీసుకుంటే ఏం ఇబ్బంది వచ్చిందని? ఎంపీ అరుణ అడిగింది. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పైనా ఇరిగేషన్ నిపుణులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో రివ్యూ పెట్టండి అని సూచించింది. వచ్చే మూడేళ్లలో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసేలా సీఎం చొరవ తీసుకోవాలని కోరింది.

# కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

### మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు

### ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, జనవరి 3:** మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

### సవరణ బిల్లును ఆమోదించిన అసెంబ్లీ

### బిల్లుల ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, జనవరి 3 :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆనాడు విపక్షంలో అన్నదేమీ..
# ఇప్పుడు చేస్తున్నదేమిటి

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా

### నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు



**హైదరాబాద్, జనవరి 3:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే
# ఎక్కడి పనులు అక్కడే

### అయినా పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి

### జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు



**సూర్యాపేట, జనవరి 3:** తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అన్ని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

# బీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : పొన్నం



**హైదరాబాద్, జనవరి 3 :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వివిధ వెనుకబడిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని, భూములు కూడా కేటాయించామని మండలిలో ప్రశ్నలకు సమాధానంగా తెలిపారు. గత ప్రభుత్వం కుల సంఘాలకు చేసిందేమీ లేదన్నారు. తమ సర్కారు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని.. అధికార, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. త్వరలో అన్ని కార్పొరేషన్లను బలోపేతం చేస్తామని తెలిపారు. వెనుకబడినవర్గాల నైపుణ్యాభివృద్ధి పథకం తీసుకొస్తామని వెల్లడించారు. శాసనమండలిలో శుక్రవారం సభ్యులు వివిధ సమస్యలపై గళమెత్తారు. తొలుత ప్రశ్నోత్తరాల సమయం, అనంతరం ప్రత్యేక ప్రస్తావనలు.. ఆ తర్వాత వినతులు ఇచ్చేందుకు కూడా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ ఏడాది బ్జడెట్లో బీసీ కార్పొరేషన్ భవనాలకు నిధులు కేటాయించాలని భారాస మండలిపక్ష నేత మధుసూదనాచారి కోరారు.



## సంపాదకీయం

# పులులతోనే అడవులకు మనుగడ!

పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్ధిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్ధిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్ధిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.




# బంగ్లాలో ఆగని మతోన్మాద దాడులు

## వరుస దాడుల్లో హిందువుల హతం

## తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి



**ఢాకా, జనవరి 3:** బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు. బంగ్లాదేశ్‌లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

# 2029 నాటికి మూడేళ్లలోపే న్యాయం

## అమిత్ షా సంచలన ప్రకటన




**శ్రీ విజయపురం:** దేశవ్యాప్తంగా ఫోరెన్సిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో రూ. 30,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. శనివారం శ్రీ విజయపురంలో నిర్వహించిన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, ఫోరెన్సిక్ ఫలితాల విశ్లేషణలో లిలిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లిలిను వినియోగించనున్నట్లు తెలిపారు. దేశంలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను మిషన్ మోడ్‌లో పరిష్కరించడమే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. నేరాల స్వభావం, సరళిని గుర్తించేందుకు త్వరలోనే లిలి'మోడస్ ఆపరేండి బ్యూరో'లిలిను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేకంగా 2029 నాటికి దేశంలో ఒక అత్యాధునిక న్యాయ వ్యవస్థను అమలు చేయనున్నామని, ఈ వ్యవస్థ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు అయిన దశ నుంచి సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు మొత్తం న్యాయ ప్రక్రియ మూడేళ్లలోపే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అమిత్ షా భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు ఏళ్ల తరబడి సాగుతున్న విచారణలు, న్యాయ ప్రక్రియలకు స్వస్తి పలికి బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. 2022 నుంచి అమలు చేస్తున్న న్యాయ, క్రిమినల్ చట్ట సంస్కరణలు ఇప్పటికే సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. ఆధునిక సాంకేతికతను నేర పరిశోధన వ్యవస్థలో సమగ్రంగా ప్రవేశపెట్టి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నేర పరిశోధనా వ్యవస్థ కలిగిన దేశంగా తీర్చిదిద్దడమే ఈ భారీ పెట్టుబడి లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరించారు.

## ర్యాగింగ్, లైంగిక వేధింపులతో విద్యార్థిని మృతిపై

# యూజీసీ సీరియస్

**ఢిల్లీ:** సీనియర్ల ర్యాగింగ్, ప్రొఫెసర్ లైంగిక వేధింపుల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో ఓ విద్యార్థిని మృతి చెందడంపై తీవ్ర దుమారం రేగుతోంది. ఈ ఘటనను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) తీవ్రంగా పరిగణించింది. ఈ కేసుపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఆదేశించింది. ఇందుకుగాను ఒక నిజ నిర్ధరణ కమిటీని ఏర్పాటుచేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషాదకర ఘటనను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని యూజీసీ సీనియర్ అధికారి తెలిపారు. ర్యాగింగ్ వల్లే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందనే మీడియా నివేదికల ఆధారంగా సుమోటోగా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే, విద్యార్థినిది ఆత్మహత్య కాదని.. సాధారణ మరణం అని కళాశాల అధికారులు పేర్కొన్నట్లు వివరించారు. ఈ ఘటనపై పోలీసు విచారణ కొనసాగుతోందని.. యూజీసీ ఒక నిజ నిర్ధరణ కమిటీని ఏర్పాటుచేసిందన్నారు. దోషులను వదిలిపెట్టమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమన్నారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న బాధితురాలిపై ముగ్గురు సీనియర్ విద్యార్థినులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ఈ క్రమంలో ఆమెపై దాడి చేశారు. మరోవైపు ప్రొఫెసర్ అశోక్‌కుమార్ ఆ విద్యార్థినిని లైంగికంగా వేధించేవాడు. దాడిలో గాయపడిన బాధితురాలు చికిత్స పొందుతూ.. డిసెంబరు 26న ఆస్పత్రిలో ప్రాణాలు కోల్పోయింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులను, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రొఫెసర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

## కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



**ఢిల్లీ:** పని విషయంలో తనకు అందరూ సమానమేనని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటినే తొలగించినట్టు వెల్లడించారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫరా తన కుక్ దిలీప్‌తో కలిసి దిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. ఈ క్రమంలో గడ్కరీ తన సతీమణి కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు. తమ గ్రామంలో రోడ్డు వేయాల్సిందిగా ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో గడ్కరీని అభ్యర్థించాడు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని ఫరాఖాన్ చమత్కరించారు. అక్కడే ఉన్న మంత్రి సతీమణి కాంచన్ మాట్లాడుతూ ఒక ఘటనను వెల్లడించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటినే కూల్చేశారని పేర్కొనడంతో అక్కడి వారు ఆశ్చర్యపోయారు. దీనిపై నితిన్ గడ్కరీ వివరణ ఇస్తూ.. గతంలో రోడ్డు విస్తరణ పనుల్లో సొంత మామ ఇంటినే కూల్చివేసినట్లు తెలిపారు. మరి తర్వాత కొత్త ఇల్లు కట్టించారా అని ఫరాఖాన్ అడగగా.. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందించే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్లాగ్‌లో తన జీవితంలోని పలు ఆసక్తికరమైన విషయాలను కూడా కేంద్రమంత్రి పంచుకున్నారు.

# రూ.20 వేలకే బిహార్ అమ్మాయిలు..

## మంత్రి భర్త వివాదాస్పద వ్యాఖ్యలు

**డెహ్రాడూన్:** బిహార్ అమ్మాయిలపై ఉత్తరాఖండ్ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి రేఖా ఆర్య భర్త గిరిధారి లాల్ సాహు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. రూ.20,000కే బిహార్ అమ్మాయిలు పెళ్లికి అందుబాటులో ఉన్నారని అల్మోరాలో జరిగిన ఒక కార్యక్రమంలో సాహూ అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతుండటంతో ఆర్జేడీ, కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు బీజేపీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. దీంతో తన వ్యాఖ్యలపై సాహు క్షమాపణలు చెప్పగా, ఆయనతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ పేర్కొంది.

## మంత్రి భర్త ఏమన్నారంటే..?


'మీరు వృద్ధాప్యంలో పెళ్లి చేసుకుంటారా? పెళ్లి చేసుకోలేకపోతే మీ కోసం బిహార్ నుంచి అమ్మాయిని తీసుకొస్తాం. రూ.20,000 నుంచి రూ.25,000కే అక్కడి నుంచి అమ్మాయిలును తెచ్చుకోవచ్చు' అని సాహు అన్నారు. ఈ వీడియో వైరల్ కావడంతో వెంటనే సాహు స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని, తన మిత్రుడి వివాహాన్ని మాత్రమే తాను ప్రస్తావించానని చెప్పారు. అయితే తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధించి ఉంటే తాను క్షమాపణ చెప్పుకుంటున్నానని తెలిపారు. సాహు చేసిన వ్యాఖ్యలు బీజేపీ నైజాన్ని చాటుతున్నాయని బిహార్‌లోని విపక్ష ఆర్జేడీ, ఉత్తరాఖండ్ కాంగ్రెస్ విమర్శించాయి. బీజేపీ నేతలు రూ.10,000తో మహిళల ఓట్లు కొని, ఇప్పుడు బీహర్ నుంచి రూ.20,000-25,000కు అమ్మాయిలను తెస్తామని చెబుతున్నారని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మండిపడ్డారు. బిహార్ అన్నా, బిహార్ మహిళలన్నా బీజేపీ సపోర్టర్లకు ఇలాంటి విషపు ఆలోచనలే ఉంటాయన్నారు. దేశంలోని మహిళలను సాహు అవమానించారని, అధికార బీజేపీ క్షమాపణలు చెప్పాలని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ గోడియాల్ డిమాండ్ చేసారు. బిహార్ మహిళా కమిషన్ సైతం స్పందించింది. మహిళలపై చేసిన వ్యాఖ్యలకుగాను సాహుకు నోటీసులు పంపుతామని బీఎస్‌డబ్ల్యూఎస్ చైర్‌పర్సన్ అప్సర తెలిపారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వంలో తన భార్య మంత్రిగా ఉండగా మహిళలపై ఇంత దారుణమైన వ్యాఖ్యలు చేయడం సాహు దివాళాకోరుతనాన్ని చాటుతుందని విమర్శించారు.



# ఈసారి 225

మొదటి పేజీ తరువాయి

పునర్విభజన ముందుకు సాగలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంకేతాల ప్రకారం జనగణనతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు అమల్లోకి వచ్చిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలనే ఆలోచన ఉంది. ఈ రెండు కీలక అంశాలు త్వరలోనే పూర్తయ్యే అవకాశం ఉండటంతో 2026లో పునర్విభజన అనివార్యమనే అభిప్రాయం బలపడుతోంది. ఈ ప్రక్రియ అమలులోకి వస్తే ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం 25 పార్లమెంట్ స్థానాల పరిధిలో ఒక్కో లోక్‌సభ స్థానం కింద ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పునర్విభజన తర్వాత ప్రతి పార్లమెంట్ స్థానం పరిధిలో మరో రెండు అసెంబ్లీ స్థానాలు పెంచాలనే ప్రతిపాదన ఉంది. అలా జరిగితే మొత్తం 50 కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశముంది. దాంతో రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 225కు చేరనుంది. కేంద్రం యోచన ప్రకారం 2025లో జనగణన పూర్తయ్యాక వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసి, 2026 ద్వితీయార్థంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభించాలని భావిస్తోంది. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసి కొత్త నియోజకవర్గాల్ని ప్రకటించాలనే ఉద్దేశం ఉంది. ఈ పరిణామాలపై రాజకీయ పార్టీల్లో, ముఖ్యంగా నాయకులు, ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీలో టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన రాజకీయ శక్తులుగా ఉన్నాయి. అధికార కూటమిలో టీడీపీతో పాటు బీజేపీ, జనసేన ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా వైసీపీ కొనసాగుతోంది. అన్ని పార్టీల్లోనూ ద్వితీయ శ్రేణి నాయకులు, కొత్త నేతలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. పునర్విభజనతో 50 కొత్త అసెంబ్లీ స్థానాలు వస్తే, ఈ ఆశావహులకు అవకాశాలు మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఏపీ రాజకీయ వర్గాల్లో ఉత్సాహం కనిపిస్తోంది. 2026 నాటికి ఇది కార్యరూపం దాల్చుతుందనే అంచనాలతో నేతలు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలం

మొదటి పేజీ తరువాయి

విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని వెల్లడించారు.

## భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్‌దే

మొదటి పేజీ తరువాయి



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ.1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు. 2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

అయితే ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేశారని అమర్నాథ్ ఆరోపించారు. మొత్తం 2,700 ఎకరాలు అవసరమైతే, చంద్రబాబు హయాంలో 250 ఎకరాలు కూడా సేకరించలేదని తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చేసిన కష్టాన్ని, ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనికి అసలు శిల్పి జగనేనని చెప్పారు.

# సర్వం సిద్ధం



మొదటి పేజీ తరువాయి

జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉన్నతాధికారులతో కూడిన బృందం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు చేరుకోనుంది. జీఎంఆర్ గ్రూప్ అనుబంధ సంస్థ అయిన జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ఈ విమానాశ్రయాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే సుమారు 95 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు ధృవీకరించారు. వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించ డానికి ముందు విమానాశ్రయం సంసిద్ధతను అంచనా వేయడంలో ఈ ట్రయల్ రన్ అత్యంత కీలకం. ఈ కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ ద్వారా రన్‌వే పటిష్టత, నావిగేషన్ సిస్టమ్స్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఈ ప్రక్రియను ఆపరేషనల్ రెడినెస్ అండ్ ఎయిర్‌పోర్ట్ ట్రాన్స్‌ఫర్‌గా వ్యవహరిస్తారు.

### భవిష్యత్ ప్రణాళికలు, ప్రత్యేకతలు

సుమారు రూ.4,592 కోట్ల అంచనా వ్యయంతో 2,203 ఎకరాల విస్తీర్ణంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను నిర్మించారు. దీనివల్ల బోయింగ్ 777, ఎయిర్‌బస్ ఏ380 వంటి భారీ విమానాలు సైతం సులభంగా రాకపోకలు సాగించగలవు. తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా టెర్మినల్ భవనాన్ని తీర్చిదిద్దుతున్నారు. 2026 జూన్ నాటికి వాణిజ్య విమాన సర్వీసులను ప్రారంభించి, ఆగస్టు కల్లా పూర్తిస్థాయిలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కేవలం ప్రయాణ సౌకర్యాలే కాకుండా, ఈ ప్రాంతంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గతంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. "స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం. ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రధానమంత్రి మోదీని ఆహ్వానిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, జీఎంఆర్ గ్రూప్ వ్యవస్థాపక ఛైర్మన్ జి.ఎం. రావు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా, ఇక్కడ 500 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ఇది ప్రపంచ ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీదారులను ఆకర్షిస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి ఏరోస్పేస్ హబ్‌ను సృష్టిస్తాం" అని వివరించారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్రతో పాటు, పొరుగున ఉన్న ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. అయితే, ఎయిర్‌పోర్ట్‌కు కీలకమైన విశాఖపట్నం–భోగాపురం ఆరు లేన్ల బీచ్ రోడ్ పనులలో జాప్యంపై కొన్ని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుసంధాన మార్గాలను త్వరితగతిన పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించారు.

## తెలుగు మహాసభలకు అంకురార్పణ

శ్రీనివాస కళ్యాణంతో కార్యక్రమానికి శ్రీకారం

**గుంటూరు :** మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననున్నారు. ప్రముఖుల హాజరుతో ప్రపంచ తెలుగు మహాసభలు మరింత వైభవంగా సాగనున్నాయి.

## ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు బాసట

అదనంగా 4వేల ప్రోత్సాహం ఇవ్వాలన్న మాధవ్

**విజయవాడ :** ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు.

కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# వెనెజులాపై అమెరికా దాడి

- తీవ్రంగా స్పందించిన ఐక్యరాజ్యసమితి
- వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా
- సైనిక స్థావరంపై దాడి చేసి మదురో దంపతులను బంధించిన యూఎస్ దళాలు
- అమెరికా చర్యపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన, అభ్యంతరం
- ఇది ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుందని హెచ్చరించిన యూఎన్ చీఫ్
- నార్కో టెర్రరిజం కేసులో మదురోను న్యూయార్క్‌కు తరలిస్తున్న అమెరికా



వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బందీగా పట్టుకోవడంపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చేపట్టిన ఈ సైనిక చర్య ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుందని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ హెచ్చరించారు. ఈ పరిణామం అంతర్జాతీయ చట్టాలను గౌరవించకపోవడమేనని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. శనివారం తెల్లవారుజామున అమెరికాకు చెందిన డెల్టా దళాలు వెనిజులాలోని ఒక సైనిక స్థావరంపై దాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో అధ్యక్షుడు మదురోతో పాటు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారిని ఒక యుద్ధనౌకలో న్యూయార్క్‌కు తరలిస్తున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు. మదురోపై న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో నార్కో–టెర్రరిజం ఆరోపణలపై కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనపై యూఎన్ సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ ఒక ప్రకటన విడుదల చేశారు. "అంతర్జాతీయ చట్టాలను, యూఎన్ చార్టర్‌ను అందరూ తప్పక గౌరవించాలి. కానీ ఇక్కడ ఆ నియమాలను ఉల్లంఘించడంపై సెక్రటరీ జనరల్ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ చర్య ఆ ప్రాంతంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది" అని పేర్కొన్నారు. మానవ హక్కులు, చట్టబద్ధ పాలనను గౌరవిస్తూ చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని గుటెర్రస్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. మరోవైపు, మదురో అరెస్ట్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. "వారిని ఒక నౌకలో న్యూయార్క్‌కు తరలిస్తున్నాం. హెలికాప్టర్‌లో మంచి ప్రయాణం చేశారని అనుకుంటున్నా" అని ఫాక్స్ న్యూస్‌తో వ్యాఖ్యానించారు. మదురో డ్రగ్స్ వ్యాపారంలో పాలుపంచుకుం టున్నారని ట్రంప్ గత కొంతకాలంగా ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే.

## పోటీచేయడం అలవాటు చేసుకోవాలి

గెలుపోటములు సహజమైనవని గుర్తించాలి.. కార్యకర్తలతో భేటీలో పవన్ కళ్యాణ్

**జగిత్యాల :** జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపు,ఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ ప్రకారమే జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు. చివరగా వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

## డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డ సుధీర్ రెడ్డి

**హైదరాబాద్ :** నగరంలోని నానక్‌రామ్‌గూడలో శనివారం ఈగల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని చెక్ చేశారు. ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ–అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి

**అనంతపురం :** అతివేగం ఇద్దరిని బలిగొంది. మడకశిర మండలంలోని అగ్రంపల్లి సమీపాన గురువారం అర్ధరాత్రి ఎన్‌హెచ్ 544 ఈ జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో అతివేగంతో ఢీకొట్టడంతో డ్రైవర్లు మహమ్మద్ రఫిక్ (32), రఘురామ్(19) దుర్మరణం చెందారు. రెండువాహనాలు నుజ్జయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం ప్రాంతానికి చెందిన రఘురామ్ బొలెరో వాహనంలో గుడిబండ సంత నుంచి హిందూపురానికి పశువులను తీసుకెళ్లాడు. అక్కడ దించేసి తిరుగు ప్రయాణమయ్యాడు. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన మహమ్మద్ రఫిక్ వ్యాన్‌లో పెనుకొండ సమీపంలోని కియ పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని పుణెకి తీసుకెళ్లాడు. అక్కడ దించేసి కియకి తిరుగి వస్తున్నాడు. అగ్రంపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వెళ్లి ఢీకొంది. ఇరు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనంలోని భువనేశ్వర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రఘురామ్ తండ్రి శివానంద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘురామ్‌కు వివాహం కాలేదు. మహమ్మద్ రఫిక్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

## కలెక్టర్ కాంప్లెక్సు ప్రాంగణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జనవరి3( సమయం న్యూస్) :** సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆవరణలో పారిశుధ్య తనిఖీ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా సందర్శకుల పార్కింగ్ స్థలం, ప్రధాన ద్వారం, ప్రధాన ఉద్యానవనం తదితర ప్రాంతాలను పరిశీలించారు.పరిసరాల పరిశుభ్రత, చెత్త నిర్వహణ, పచ్చదనం సంరక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ ఆవరణ శుభ్రమైన వాతావరణం ఉండేలా రోజువారీ పారిశుధ్య చర్యలు క్రమబద్ధంగా చేపట్టాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరిసరాలను ఆదర్శంగా నిలపాలని జిల్లా పాలనాధికారి సూచించారు.ఈ సందర్భంగా అక్కడక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని గమనించి, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని, వాటి సంరక్షణను ప్రతీ రోజూ పర్యవేక్షించాలని, ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకూడదని, చెత్త చెదారం వెంట వెంటనే తొలగించాలని ప్రాంగణం కలియ తిరుగుతూ ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల పెంపకం పై దిశా నిర్దేశం చేశారు.ఈ తనిఖీ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొంరస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**బొంరస్ పేట మండలం, జనవరి,03(సమయం న్యూస్) :** మహిళా దినోత్సవం సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా బొంరస్ పేట పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జిహెచ్ఎం హరిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు జిహెచ్ఎం / ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఆ సందర్భంగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను మహిళా ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది .ఒక సంఘసంస్కర్తగా,రచయి- ంతగా ,ఉపాధ్యాయురాలిగా సమాజానికి వారు చేసిన సేవలను అందరూ గుర్తు చేసుకోవడం జరిగింది. వారి సేవలు నేటి తరానికి, రేపటి భవిష్యత్తు తరాలకు మార్గ దర్శకత్వం వహించాలని, వారు చూపిన బాటలో వారి ఆశయాలను కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నరసింహులు ఇంగ్లీష్,బాకారం మల్లయ్య సోషల్ భూమిక 10 వ.తరగతి జూన్ నుంచి డిసెంబర్ 31 వరకు 137 వర్కింగ్ డేస్ జరిగితే 136 రోజులు హాజరై మొదటి బహుమతులు పొందడం జరిగింది .ఆ తర్వాత కోటపు అనురాధ ,బ్యాగరి మౌనిక, % బొంపల్లి పల్లవి 9 వ తరగతి విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు భవాని సుశీల,స్రవంతి,వందనా,అపర, రిజ్వాన, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి



**రాయపోల్, జనవరి 3:**భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రం రాయపోల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గూని నందు మాట్లాడుతూ, స్త్రీల పట్ల, స్త్రీ విద్య పట్ల తీవ్ర వివక్ష ఉన్న ఆనాటి కాలంలోనే మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. పూణేలో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించి స్త్రీల విద్యాభివ ృద్ధికి అంకితభావంతో కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణిగా ఆమె అరుదైన చరిత్రను సృష్టించారని తెలిపారు.ప్రతి విద్యార్థిని, విద్యార్థి సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్బోధించారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘాల నాయకులు శ్రీహరి,రాజు,అశోక్, హెమోజీ,సాయి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్టర్ గా ప్రొఫెసర్ సతీష్ కుమార్

**హైదరాబాద్ జనవరి3( సమయం న్యూస్).** పెద్దపెల్లి సతీష్ కుమార్ కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్టర్ గా నియమితులయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడిగా, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కాన్ఫిడేన్షియల్ కంట్రోల్ గా వివిధ హోదాలో ఆయన సేవలందించారు. బాసర ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ గా సమర్థవంతంగా బాధ్యతలను చేపట్టారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కమిటీ మెంబర్ గా రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విభాగాన్ని ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దడంలో విశేషంగా క ృషి చేశారు. యూ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ గా, దేశ, విదేశాల్లో జరిగిన అనేక జాతీయ, అంతర్జాతీయ సెమినార్ లో వారు సమర్పించిన పరిశోధన పత్రాలకు అనేక అవార్డులు రివార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. ప్రొఫెసర్ పి.సతీష్ కుమార్ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్టర్ గా ఎంపిక చేయడం గమనార్హం.బీసీ సామాజికవర్గంకు చెందిన వారు.

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే

● **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జనవరి3( సమయం న్యూస్).:** కలెక్టరేట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కలెక్టర్ మాట్లాడుతూ .మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగామహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.నేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు. ఎందరో మహిళా మణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు.మహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్లు గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు.ఎంతోమంది త్యాగధనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య ,డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ లో సీనియర్ సిటిజన్స్ కోసం 50 లక్షల రూపాయలతో(కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్) పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్




**మల్కాజిగిరి జనవరి3( సమయం న్యూస్). :** ఈరోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ సఫిలగూడ మినీ ట్యాంక్ బండ్ వెనుక గేటు వద్ద దాదాపు 50 లక్షల రూపాయలతో (కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్) సుందరీకరణ పనులను ప్రారంభించడం జరిగినది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ కు మెట్లు దిగి ఎక్కడానికి ఇబ్బందికరంగా మారడంతో స్టీల్ బ్రిడ్జిని కట్టనున్నారని తెలిపారు. ఈ శ్రవణ్ మాట్లాడుతూ చెరువులో చెత్త, పాత దేవుడు ఫోటోలు, పూజ సామాన్లు తదితర వస్తువులు పడడం వల్ల చెరువు పాడైపోతుందని,దీని నివారణకు గోడ కట్టామని ప్రజలు బాధ్యతగా వ్యవహరించి చెరువులో చెత్త రాకుండా చూడాలని కోరారు. దాదాపు రెండు కోట్ల రూపాయలతో బేబీ పాయింట్ ఆధునికరణ పనులు చేపట్టామని, టాయిలెట్స్ నిర్వహణను జిహెచ్ఎంసి కి కేటాయించే విధంగా హెచ్ఎండిఏ తో సమన్వయం చేసుకుం టున్నామని అన్నారు. దాదాపు 60 కోట్ల రూపాయలతో చెరువును పూర్తిస్థాయిలో పునరుద్ధీకరించడానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ హెచ్ఎండిఏ ద్వారా సిద్ధమై నీటిపారుదల శాఖ క్లియరెన్స్ వచ్చిందని తెలిపారు. త్వరలో హెచ్ఎండిఏ కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి ఫైల్ పొనుందని ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్,రామక ృష శేఖర్,దుర్గాప్రసాద్, శేఖర్, రాజీవ్ దీక్షిత్, శాస్త్రి, థామస్, పవన్, సంతోష్, మురళి, మాధవ్ యాదవ్ మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయ్ 195 జయంతి వేడుకలు.



**సిద్ధిపేట జనవరి3( సమయం న్యూస్).:** సావిత్రి బాయి పూలే 195 జయంతి మరియు మహిళ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన సావిత్రి బాయి పూలే 195 జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రచోదన చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పూర్వ కాలం గురువులు ఏమి ఆశించకుండా విద్యను బోధించేవారు. ఇక్కడికి వచ్చిన మహిళలు అందరూ అమ్మలు మీ పిల్లలు చదువుకుంటే ఎంత గోపవారు కావాలని ఆశీర్వదిస్తారో మీ పాఠశాలలలో కూడా మీ దగ్గర విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి గొప్పవారు అయ్యేలా విద్యను బోధించాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయి చేరుకునేలా కృషి చెయ్యాలని తెలిపారు. మీరు బోధించే ప్రతి వ్యాక్యం విద్యార్థిని ఆలోచింపజేసేలా ఉండాలని తెలిపారు. మీ దగ్గర చదివిన పిల్లలు గొప్పవాళ్ళు అయితే ఆ సంతోషం ఎంతో సంత ృప్తి కలుగుతుంది.సావిత్రి బాయి పూలే మహిళలకు ఉన్నత విద్యావంతులు కావాలని ఆనాటి మహిళలకు గల కట్టు బాట్లను ఛేదించి మహిళలు చదువుకుంటూనే వ ృద్ధిలోకి వస్తారని అనేక ఉద్యమాలు చేసి మహిళా విద్యకు ఎంతగానో కృషి చేశారు.వసుదైక కుటుంబం అనే భావన అనేది చాలా గొప్పది. మనం మన దగ్గర చదివే పిల్లలను ఒక కుటుంబ సభ్యుల వలె చూసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నిరుపేద విద్యార్థులకు చిత్త శుద్ధితో వారికి చదువు, మెను ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని మీకు మరియు పిల్లలకు మీకు ఎంతగానో ఆనందం కలుగుతుందని తెలిపారు. రాయడం, చదవడం అనేది మొదటి తరగతి నుండే వారికి ఏకాగ్రతగా ఆటల మరియు పాటల రూపంలో పిల్లలకు బోధించాలి. పిల్లలతో ఆప్యాయంగా ఉపాధ్యాయులు మెలిగితే వారు చెప్పిందే వేదంలా ఇష్టం నేర్చుకుంటారని మీరు చెప్పే చదువు పిల్లలకు చదువు ఇష్టం కలిగేలా బోధన ఉండాలని తెలిపారు.పిల్లల పట్ల శ్రద్ధగా చదివించి మానసిక స్థైర్యాన్ని కలిగించి ఒక ధైర్యాన్ని నింపాలి. విద్యార్థులతో రోజు ఒక 15 నిముషాల శ్వాస మీద ధ్యాస సంబంధించినవి వ్యాయామాలు చేయించాలని వారి నిత్య జీవితంలో ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. అనంతరం పలువురు ఉత్తమ సేవలు అందించిన మహిళా ఏంఈఓలు మరియు ఉపాధ్యాయులను సన్మానించారు.జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓలు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు మేయర్ శుభాకాంక్షలు





**హైదరాబాద్ 03, జనవరీ 3( సమయం న్యూస్).:** జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు హైదరాబాద్ లోని సీఎం గారి నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని శనివారంమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

**మహిళాశక్తికి ప్రతీక సావిత్రిబాయి పూలే:మేయర్**

అనంతరం మేయర్ ఫిల్మ్ నగర్ లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ పురస్కరించుకుని సావిత్రి భాయి పూలే %-- %జ్యోతి బాపురావు పూలే నిలువెత్తు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మహిళల విద్య కోసం సావిత్రిబాయి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. మహిళాశక్తికి ప్రతీక సావిత్రిబాయి పూలే అని మేయర్ కొనియాడారు.విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన వారి జీవితం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధనకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.మహిళల విద్యకు సావిత్రీబాయి పూలే అందించిన అపారమైన క ృషినీ గుర్తించివారి జయంతి రోజైన జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని మేయర్ అన్నారు

# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అంగన్వాడి, మహిళ ఉపాధ్యాయురాల్లా కి సన్మానం
- ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు




**పెద్దపల్లి, జనవరి3( సమయం న్యూస్).:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీక ృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిరయించిందని, బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా క ృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. సావిత్రిబాయి పూలే సూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం క ృషి చేయాలని, విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను, అంగన్వాడి ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త మల్లేశం , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

- సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి
- నివాళులర్పించిన-ప్రిన్సిపాల్ డాక్టర్.బి శ్రీనివాస్ రెడ్డి




**కొడంగల్ మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్) :** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవయిత్రి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా జరుపుకునే జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాల మహిళా సాధికారతా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళల విద్య, దళితుల హక్కుల కోసం పోరాడారని, బాల్య వివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహాలను, కులాంతర వివాహాలను ప్రోత్సహించారని కొనియాడారు. ఆమె దేశంలోని మహిళా చైతన్యానికి, విద్యా ఉద్యమానికి ప్రతీకగా నిలిచారన్నారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా స్థాపించిన సత్య శోధక సమాజం ద్వారా కూడా ఆమె ఎన్నో సేవలందించారన్నారు సావిత్రిబాయి పూలే సూర్తితో విద్యార్థినులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, అన్నపూర్ణ, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

-జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ స్నేహా మెహ్రా ఐపీఎస్



**కొడంగల్, మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్)**

'రోడ్డు భద్రత మాసోత్సవాల'లో భాగంగా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ,వికారాబాద్ జిల్లా కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు,యువతతో కలిసి కోడంగల్ ప్రధాన చౌరస్తాలో భారీ మానవహారంగా ఏర్పడి, వాహనదారులకు రోడ్డు నిబంధనలపై ప్లకార్డుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో ఆమె ప్రసంగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. సభను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "క్షణ కాలం అజాగ్రత్త, మితిమీరిన వేగం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుంది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద తమ కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, భార్యాపిల్లలను గుర్తుంచుకొని వాహనం నడపాలి" అని, ముఖ్యంగా యువత బైక్ రేసింగ్‌లు, విన్యాసాల జోలికి వెళ్లకూడదని, హెల్మెట్ అనేది కేవలం చలాన్ల నుంచి తప్పించుకోవడానికి కాదని, అది మీ ప్రాణానికి రక్షణ కవచమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత అంశాలను వివరిస్తూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపక పోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగిం చకపోవడం వంటి ప్రాథమిక సూత్రాలను పాటించాలని కోరారు. "రహదారి నిబంధనలు అనేవి శిక్షల కోసం కాదు, మీ క్షేమం కోసం రూపొందించబడ్డాయి. వేగాన్ని మీ మన స్సు ద్వారా యంత్రించుకోవాలి" అని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, తమ ఇంట్లోని పెద్దలు నిబంధనలు ఉల్లంఘిస్తే వారిని వారించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. చివరగా, రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెల రోజుల కార్యక్రమం మాత్రమే కాదని, అది ప్రతి రోజూ, ప్రతి ప్రయాణంలో అనుసరించాల్సిన 'జీవన విధానం' కావాలని ఎస్పీ గారు తెలిపినారు. పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణ కోసం పాటుపడుతుందని, ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల గుర్తింపు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతమైన పౌరులుగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏఎంవిఐ శ్రీ లక్ష్మి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి ఎంవిఐ వేరేంద్ర నాయక్,కోడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, కోడంగల్ ఎస్సై సత్యనారాయణ, కోడంగల్ లోని లారీ,ఆటో యూనియన్ సభ్యులు, కళాశాల, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విధ్యార్థులు , సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సావితిబ్రాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్) :** సమాజంలో అసమానతల నిర్మూలన కోసం, మహిళా విద్యా హక్కులు అలాగే సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానీయురాలు సావితిబ్రాయి పూలే ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. సావితిబ్రాయి పూలే జయంతి సందర్భంగా శనివారం పరిగి పట్టణంలోని అమరవీరుల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యకమ్రంలో ఆయన పాల్గొని, సావితిబ్రాయి పూలే అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే విగహ్రాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావితిబ్రాయి పూలే సేవలు చిరస్మరణీయమని, ఆమె జీవితం సమాజ సంస్కరణలకు పత్రీకగా నిలిచిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే విద్యే పధ్రాన ఆయుధమని ఆమె చాటిన సందేశం ఎప్పటికీ చరిత్ర పుటల్లో నిలిచి వుంటుందని అన్నారు. ఈ కార్యకమ్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని సావితిబ్రాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

# యాంకిలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు.



**దౌల్తాబాద్ మండలం, జనవరి,03(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామ పంచాయతీ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాతా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలనుగ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మాత సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పువ్వుల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి, రచయిత్రి సావిత్రిబాయి పూలే అంటు వారి సేవలు కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లాపురం మాణిక్యప్ప, ఉపాధ్యాయుడు కృషయ్య,గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# ఖమ్మం 1 టౌన్ కేంద్రంగా బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవం



**ఖమ్మం, జనవరి 3 : ( సమయం న్యూస్ ) :** స్థానిక వన్ టౌన్ ఏరియా ముస్తఫా నగర్ , గుర్రాల బొమ్మ సెంటర్ లో 1 వ పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఒకటవ పట్టణ కార్యాలయం ను శనివారం ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ ద ృష్ట్యా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా, బూతు స్థాయి లెవెల్ నుండి కార్యక్రమాలు చేపట్టే ముఖ్య ఉద్దేశంతోనే వన్ టౌన్ మండల కేంద్రంలో బీజేపీ వన్ టౌన్ కార్యాలయం ను జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు ,బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు,నల్గొండ జిల్లా ఇన్చార్జి సన్నే ఉదయ్ ప్రతాప్, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ ప్రముఖ వైద్యులు డాక్టర్ శీలం పాపారావు ,గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు,నల్లగట్టు ప్రవీణ్ వీరవెల్లి రాజేష్ గుప్తా,రజిని రెడ్డి సుదర్శన్ మిశ్రా,కందుల శ్రీక ృష, నక్క రవి, బండ్ల రిగాన్, తుమ్మ శివ,వక్కలంక సుబ్రహ్మణ్యం మందడపు సుబ్బారావు, పొట్టిమూతి జనార్ధన్, మందడపు ప్రభాకర్ రెడ్డి, మేకల నాగేందర్,శేషాద్రి శిరోమణి కొల్లిపాక శ్రీదేవి,దొడ్డ అరుణ, మండల నాయకులు పాలేపు రాము, పొట్టిమూతి వాణి,బొడ్ల శ్రీనివాస్, నాగవెల్లి రామచంద్రం, కడదుల ప్రభాకర్, తుమ్మ ఇందు, బాలి బిందు, దార్ల మల్లీశ్వరి, వాకదాని రామక ృష,గుత్తా వంశీ, మరియు జిల్లా, 2,3, అర్బన్ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని పదవి దిశగా రాహుల్ గాంధీ సూర్తిదాయక పోరాటాలు


- రాహుల్ ప్రియాంక గాంధీ సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఫయాజ్



**ఖమ్మం , జనవరి 3 : ( సమయం న్యూస్ ) :** ప్రధాని పదవి దిశగా రాహుల్ గాంధీ సూర్తిదాయక పోరాటాలు నిర్వహిస్తున్నారని , ఆ పోరాటాలు , ఉద్యమాలు ప్రజల సామాజిక సమస్యల పరిష్కారం చూపే విధంగా సాగుతున్నాయని , భవిష్యత్తు ప్రధాని రాహుల్ గాంధీ మాత్రమేనని ఒక ప్రకటనలో రాహుల్ ప్రియాంక గాంధీ సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఫయాజ్ తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకలలో ఎలాంటి సంబరాలు జరుగుతాయో , రాహుల్ గాంధీప్రధానమంత్రి పదవిని అధిరోహిస్తే ప్రపంచమంతా ఇలాంటి సంతోషాలు వ్యక్తమౌతాయని పేర్కొన్నారు. ప్రజలకు నూతన సంవత్సర , సంక్రాంతి శుభాకాంక్షలు ప్రకటిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు , రాహుల్ ప్రియాంక గాంధీ సేన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులకు అవగాహన

- వ్యవసాయ అధికారిని ఎన్.శ్రీలత,ఏఈఓ శ్రీపతి రెడ్డి





**కొడంగల్ మండలం, జనవరి,03(సమయం న్యూస్) :** కొడంగల్ మండలం రుద్రారం రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్. శ్రీలత మరియు ఏఈఓ శ్రీపతి రెడ్డి పాల్గొని, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాల లబ్ధులు పొందేందుకు ప్రతి రైతు నమోదు చేసుకోవాలని సూచించారు.

# పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సైకిళ్లు బహుకరణ



**ఖమ్మం జనవరి 3 : ( సమయం న్యూస్ ) :** ఖమ్మం నగర పరిధిలో గల ఇందిరా నగర్ కాలనీ లోని ఏక్ మీనార్ మసీదులో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం సైకిళ్లు బహుకరించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రతి రోజూ ఐదు పూటల నమాజ్ కు చేరువ చేయాలనే లక్ష్యంతో ఏక్ మీనార్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో 40 రోజుల పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 8 మంది విద్యార్థులు పోటీ పడగా.. అందులో నలుగురు మాత్రమే ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా 40 రోజులు మసీదు లో నమాజ్ కు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు సాద్ అమీన్ ఖాన్, మహ్మద్ రయ్యాన్, షేక్ ఆఖిబ్ అహ్మద్, షేక్ అమీర్ బాషా లకు మసీదు కమిటీ ఆధ్వర్యంలో సైకిళ్లను బహుకరించారులి. ఈ కార్యక్రమంలో ఏక్ మీనార్ మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, ఇమామ్ ఖతిబ్ హాఫిజ్ అమిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలిన ఇల్లు. బాధితునికి చేయూత..



**కోస్గి మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు సంపల్లిలో శుకవ్రారం నాడు ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో గ్రామానికి చెందిన కథల మొగలయ్య ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధం అయినా విషయం తెలిసిందే.సంఘటన విషయాన్ని తెలుసుకున్న కోస్గి తహసీల్దార్ బక్క శ్రీనివాసులు సిబ్బందితో ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.తహసీల్దార్ కార్యాలయం తరుపున రూ: 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో బాధితుడు ఇంటికి వెళ్లి 10వేల రూపాయలు ఆర్థిక సాయం తోపాటు క్వింటాల్ బియ్యం, వంట సామాగ్రి, నిత్యవసరాల సరుకులు బాధితులకు అందజేశారు.అదేవిధంగా గ్రామస్తులు అందరూ తమ వంతుగా గ్రామంలో 30 వేల రూపాయలు సేకరించి బాధితునికి అందజేశారు.కోస్గి మున్సిపల్ మాజీ చైర్మన్ కోడిగంటి హరి బాధిత కుటుంబానికి 5 వేలు, సంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీకాంతరెడ్డి భార్య లక్ష్మమ్మ 5 వేలు,సంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు కొత్తూర్ మోహన్ రెడ్డి 5 వేల రూపాయలు, నిత్యవసర సరుకులు అందించారు.అనంతరం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు మాట్లాడుతూ తమ సిబ్బంది సహకారంతో స్వచ్ఛందంగా మానవత దృక్పథంతో తోచిన సాయం అందించామన్నారు.అదేవిధంగా ఈ ప్రమాదానికి సంబంధించి ప్రభుత్వానికి పూర్తిగా నివేదిక కలెక్టర్ కార్యాలయం కు పంపించామని ప్రభుత్వం నుంచి త్వరలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్ని ప్రమాదంలో పూర్తిగా సర్వం కోల్పోయిన మొగులయ్య కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు నివేదిక కూడా పంపామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ సుభాష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్ భీమమ్మ, జూనియర్ అసిస్టెంట్ జరినా, ఏ ఎస్ ఓ శ్రీనివాస్, శివ, చైతన్య నారాయణపేట జిల్లా గంథ్రాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువరన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడిగంటి హరి, బెజ్జు రాములు , అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, కొత్తూరు మోహన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆదర్శం సావితిబ్రాయి పూలె.




**కోస్గి మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్) :** భారతదేశంలోని మహిళలందరికీ ఆదర్శం సావితిబ్రాయి పూలే అని కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. శనివారం సావితిబ్రాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.మండల విద్యా వనరుల కేంద్ర ఆవరణలోని జ్యోతిబాపూలే, సావితిబ్రాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం అస్పృశ్యత వెనుకబాటు తనం కొరకు తమ జీవితాంతం పోరాటం చేసిన మహానీయులన్నారు అన్నారు. మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ మాట్లాడుతూ గుడి కన్నా బడి ముఖ్యమని చదువుకుంటే దేనినైనా సాధించవచ్చు అని ప్రతి ఒక్కరు చదువుకొనుటకు కృషి చేయాలని కోరారు. బీసీ సంఘం జిల్లా సీనియర్ నాయకుడు వేణుగోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సావితిబ్రాయి పూలే, ఆశయాలను కొనసాగించాలని అన్నారు.మండల టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హిందీ ప్రచార సభ కార్యదర్శి రాజు, కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్,సీబీ వెంకటేష్, కోస్గి మండల బీసీ సంఘం అధ్యక్షులు బాలకృష్ణ గౌడ్, చెన్నారం సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ కావలి రాములు,గిరిజ శ్రీ, అరుణమ్మ, పద్మ, సమత తదితరులు పాల్గొన్నారు

# 69 వ జాతీయ కబడ్డి పోటీలకు 33 జట్లు రిజిస్ట్రేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం జనవరి3( సమయం న్యూస్). :** పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ జాతీయ కబడ్డీ పోటీలు జనవరి 7వ తేదీ నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడు తున్న ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు జాతీయ స్థాయి విద్యా సంస్థల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ పోటీలు అండర్-17 బాలుర విభాగంలో నిర్వహించబడనున్నాయని, మొత్తం 33 జట్లు ఈ పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, బిహార్, అస్సాం, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు దాద్రా & నగర్ హవేలీ మరియు డామన్ & డియూ కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ( నవోదయ విద్యాలయ సమితి (చీమా), సీబీఎస్ఈ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్, సీఐఎస్‌సీఈ విద్యాభారతి వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు కూడా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి జట్టు నుంచి 6 నుంచి 12 మంది క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు.జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ జాతీయ క్రీడా ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత పెం చేలా సంబంధిత శాఖలు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు

- "షీ" టీమ్ పోలీసులు
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు
- విద్యార్థులకు అవగాహన కల్పించిన నారాయణపేట జిల్లా "షీ" టీమ్ పోలీసులు






**నారాయణపేట, మున్సిపల్, (మం)03(సమయం న్యూస్)** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం "షీ" టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డగ్ర్స్, గంజాయి, మాదకదవ్ర్యాల దుష్ప్రభావాలు, టాఫ్రిక్ చట్టాలు, శారీరక ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యత వంటి పలు సామాజిక అంశాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా "షీ" టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ, విద్యార్థులు మంచి చదువు చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. కళాశాలల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి దుష్కృత్యాల వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై తీవ్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితులు కూడా ఏర్పడుతాయని తెలిపారు. ర్యాగింగ్ కారణంగా చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరైనా ర్యాగింగ్ లేదా ఈవ్ టీజింగ్‌కు పాల్పడినట్లయితే వెంటనే పేట "షీ" టీమ్ సెల్ నంబర్: 8712670398 కు సమాచారం అందించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.అలాగే విద్యార్థులు గంజాయి, డగ్ర్స్ వంటి మాదకదవ్ర్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాదకదవ్ర్యాల వల్ల విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం పూర్తిగా దెబ్బతింటాయని తెలిపారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజూ ఏదో ఒక క్రీడ లేదా గేమ్ ఆడాలని, క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. చదువుపై దృష్టి సారించి, తమ నైపుణ్యాలను పెంపొందించుకుని తల్లిదండుల్రకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యకమ్రంలో లెక్చరర్లు, "షీ" టీమ్ పోలీసులు కవిత, జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేస్తాం

- జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు.




**వికారాబాద్, జనవరి,03(సమయం న్యూస్) :** ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై,లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు విధివిధానాలను సూచించారు. రాబోవు12 రోజుల్లోగా నిర్దేశించిన లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు 30 వేల నుండి 40 వేలు, సహాయ ఎన్నికల అధికారులు 3 వేల నుండి 4 వేలు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు 300 నుండి 400 లు, బిఎల్ఓ లు 30 నుండి 40 వరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టాలని ఆయన తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ చేసే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. బూత్ స్తాయి అధికారులకు గుర్తింపు కార్డులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో రోజువారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు 16264 ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 52.65 శాతం మ్యాపింగ్ చేపట్టడం జరిగిందని, నిర్దేశించిన సమయం లోగా 75 శాతం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టి పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. వివిధ ఎన్నికల బాధ్యతల్లో ఉన్న అధికారులకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మంగి లాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిజ్ఞాస హై స్కూల్‌లో సావితిబ్రాయి పూలే జయంతి వేడుకలు



**రాయపోల్, జనవరి 3:** మహిళా విద్యకు అంకురార్పణ చేసిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావితిబ్రాయి పూలే జయంతిని గజ్వేల్ పట్టణంలోని జిజ్ఞాస హై స్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యకమ్రంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సావితిబ్రాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె జీవితం, సమాజ మార్పు కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, 1848లో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి, అప్పటి కఠిన సామాజిక పరిస్థితుల్లోనూ మహిళల విద్య కోసం సావితిబ్రాయి పూలే నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. బాలికలు పాఠశాలకు రావడం నేరంగా భావించిన కాలంలో, ఆమెపై రాళ్లు, మట్టి విసిరినా ధైర్యంగా బోధన కొనసాగించారని తెలిపారు. దళితులు, పేద వర్గాల పిల్లలకు విద్య అందించడమే కాకుండా, వితంతు వివాహాలు, బాల్య వివాహాల నిరోధం, మహిళల ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యకమ్రంలో విద్యార్థులు సావితిబ్రాయి పూలే జీవితం, మహిళా సాధికారత, విద్య ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి ఆకట్టుకున్నారు. సమాజంలో మార్పుకు విద్యే ప్రధాన ఆయుధమని ఆమె చాటిచెప్పిన సందేశాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యకమ్రంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యకమ్రాన్ని విజయవంతం చేశారు.

## మహిళలు శ్రీమతి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి.

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.



**నారాయణపేట, జనవరి,03(సమయం న్యూస్) :** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...మహిళలు సావిత్రిబాయి పూలే గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను, వాటన్నిటిని అధిగమించి తాను చదువుకోవడంతో పాటు మొదటిసారిగా సమాజంలో మహిళ లు చదువుకోడానికి ప్రోత్సహించి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, వారి స్ఫూర్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్య శాఖ అధికారి రహమాన్, డీ పీ ఆర్ వో రషీద్, డీ పీ వో సుధాకర్ రెడ్డి, సీ పీ వో ఖగవాహన్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు,వసతి గృహాల వార్డెన్లు, బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

- **జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/ సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్.**



**నారాయణపేట, జనవరి,03(సమయం న్యూస్) :** జిల్లా భౌగోళిక స్వరూపం, డయాగ్నస్టిక్ విశ్లేషణ ఆధారంగా వ్యవసాయ-వాతావరణ ప్రాంతం మరియు వనరులకు అనుగుణంగా సమగ్రమైన & స్థిరమైన వ్యవసాయం అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్య సాధనకు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికేవై) కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/పీఎండిడికేవై సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్.ఆదేశించారు.రెండు రోజుల నారాయణపేట జిల్లా పర్యటనకు శనివారం దిల్లీ నుంచి కలెక్టరేట్ కు వచ్చిన ఆయనకు జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఇన్ ఛార్జి కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ శీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి పీఎండిడికేవై సమితి సభ్యులతో రమణ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పంట తీవ్రత, ఉత్పాదకత, పంటకోత అనంతర మౌలిక సదుపాయాలు, ఉద్యానవన/మత్స్య పరిశ్రమ/పశుపోషణ మరియు రుణ ప్రవాహానికి వైవిధ్యీకరణతో ముడిపడి ఉన్న ఆరేళ్ల ఫలిత ఆధారిత లక్ష్యాలు ఉంటాయని, ఆరు సంవత్సరాల ఫలితాన్ని సాధించడానికి అవసరమైన వివిధ పథకాలు భౌతిక లక్ష్యమని, ఈ లక్ష్యాలను భౌతిక, ఆర్థిక పరంగా ఆరు సంవత్సరాల వార్షిక లక్ష్యాలుగా విభజించి అభివృద్ధి చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మొత్తం 36 పథకాలను ఆయా మంత్రిత్వ శాఖల సహాకారం తీసుకుని పురోగతి సాధించాలన్నారు. అవసరాలు నిధులు అంటూ వేచి చూడకుండా ఉన్న వనరులను వినియోగించుకుని, ప్రస్తుతం అమలు చేస్తున్న వాటికి అదనంగా ఆయా రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కేవలం వ్యవసాయ రంగం ఒక్కటే అభివృద్ధి చెందితే చాలు అని అనకుండా పథకంలోని అన్ని పారామీటర్ల ను పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఇకపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి వచ్చి సమీక్ష చేస్తానని, పథకం సెంట్రల్ నోడల్ అధికారిగా తన వంతు సహాకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.



ప్రతీ నెల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సభ్యులు పీఎండీడీకేవై పురోగతి పై చర్చించి సమస్యలను అధిగమించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని, ఆయా పథకాల అభివృద్ధికి నాబార్డు సహాకారం తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో మత్స్య సంపద, పాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అయితే జిల్లాలోని అనుగొండ గ్రామంలో ఆక్వా పార్క్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని జిల్లా మత్స్య శాఖ అధికారి రహమాన్ నోడల్ అధికారి కి తెలిపారు. పశు సంవర్ధక శాఖ అభివృద్ధి ప్రణాళిక ను ఆ శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి వివరించారు. వారితో పాటు జిల్లాలో నదులు, రిజర్వాయర్లు, పంటల సాగు విస్తీర్ణం, ఖరీఫ్ రబీ సీజన్ లలో రైతులు పండించే వివిధ రకాల పంటల గురించి, సాగు దిగుబడి గురించి, జిల్లా జనాభా, రైతు కుటుంబాలు, ఎరువుల వినియోగం తదితర వివరాలకు జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ నోడల్ అధికారి రమణ కుమార్ క్లుప్తంగా వివరించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు, దిగుబడి,ఉద్యాన పంటల వివరాలను జిల్లా నోడల్ అధికారి సాయిబాబా వెల్లడించారు. కాగా పీఎండీ డీకేవై ఆరేళ్ల వార్షిక ప్రణాళిక పై తయారు చేసిన పూర్తిస్థాయి నివేదిక ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెంట్రల్ నోడల్ అధికారికి చూపించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, నాబార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్, డి ఎం ఓ బాలమణి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ప్రసాద్, డిపిఓ సుధాకర్ రెడ్డి, సైంటిస్ట్ రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

- **జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**




**కామారెడ్డి జనవరి3( సమయం న్యూస్). :** మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.నోడల్ ఆఫీసర్లుగా నియమించబడ్డ అధికారులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీవోలు, నాలుగు మున్సిపాలిటీల అధికారులతో సమీక్షిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( అర్బన్), వీధి కుక్కల నియంత్రణ , శానిటేషన్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ , టాక్స్ కలెక్షన్ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించి పురోగతి పై ఆరా తీశారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సీఈఓ చందర్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఆర్డీవోలు పార్థ సింహ రెడ్డి, వీణ, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపల్ కమిషనర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు, మేనేజర్లు,రెవెన్యూ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పేద వ్యక్తికి న్యాయం, గౌరవం, పథకాలు సమానంగా అందాలి

- డిఫెన్స్ కౌన్సెల్
- పేదరికం కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కావొద్దు
- డిఫెన్స్ కౌన్సెల్
- బాల్యవివాహాలని అరికట్టాలి
- డిఫెన్స్ కౌన్సెల్



**నారాయణపేట,మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్)**

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేటలోని బి.సి. కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ వారు పేద మరియు బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల యొక్క ప్రయోజనాలను అందించడానికి ఉద్దేశించిన నల్సా Effective Implementation of Poverty Alleviation SchemesScheme2015 - పేదరిక నిర్మూలన పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.భారత రాజ్యాంగం ప్రకారం, పేదరికం కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం మరియు వారు ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం .పథకాలకు దరఖాస్తు చేసుకోవడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటం మరియు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయడం. పేదరికాన్ని అనుభవిస్తున్న మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మరియు ప్రాథమిక హక్కులు అందుబాటులోకి తీసుకురావడం. సమాజంలోని బలహీన వర్గాల ప్రజలు వివిధ కారణాల వల్ల తమకు రావాల్సిన ప్రభుత్వ సాయాన్ని అందుకోలేకపోతున్నారు. ఈ అంతరాన్ని తగ్గించడంలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి అని తెలిపారు. ప్రతి పేద వ్యక్తికి న్యాయం, గౌరవం మరియు సంక్షేమ పథకాల యొక్క పూర్తి ప్రయోజనాలు అందేలా చూడటం సామాజిక బాధ్యత. అలాగే 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావోచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. చెట్లను నాటడం, నీటి వనరులను శుభ్ర చేయడం, ప్లాస్టిక్ నిషేధం మరియు వ్యర్థాల నిర్వహణపై సహజ వనరులను వృధా చేయకుండా, భవిష్యత్ తరాలకు అందించలి. పర్యావరణ చట్టాలపై అవగాహన ఉన్న సమాజం మాత్రమే ప్రకృతిని సమర్ధవంతంగా రక్షించగలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,అంగన్వాడీ టీచర్లు, ఆషా కార్యకర్తలు పర లీగల్ వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పై NSS వాలంటీర్లు అవగాహన




**బొంరస్ పేట మండలం, జనవరి,03(సమయం న్యూస్) :** కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల ఎన్. ఎస్. యూనిట్ -1 మరియు యూనిట్-2 ల సంయుక్త ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం రెండవ రోజు కార్యక్రమం లో భాగంగా రేగడి మైల్వార్ గ్రామంలో శనివారం పరిశుభత్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో NSS వాలంటీర్లు temple gala పిచ్చి మొక్కల తొలగింపు ,రహదారుల వెంబడి శుభ్ర చేయడం,అలాగే గ్రామ ప్రజలకు ఆపరిశుభత్ర వలన కలిగే ఆరోగ్య సమస్యలు ను గురించి ప్రతి కుటుంబానికి తెలియజేయడం జరిగింది.మధ్యాహ్న భోజనం తర్వాత కొడంగల్ మున్సి పాలిటికి చెందిన పరమయ్య వాలంటీర్లు కు తడి చెత్త పొడి చెత్త పై ప్రత్యక్ష అవగాహన ను కల్పించాడు.అదే విధంగా వాలంటీర్లు పరిశుభత్ర అంశం పై చిత్రలేఖన పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చీూ యూనిట్ III ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డా. ఆర్. శీనివాస్,డా. ఈ. సొమ్ము, రమేష్, డా.జైపాల్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ జనవరి3( సమయ్ధుం న్యూస్) :** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ భూత్పూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది ఉదయం పదిన్నర అయినప్పటికీ సిబ్బంది అందరూ అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది అక్కడ ఉన్న హాజరు రిజిస్టర్ ని పరిశీలించడం జరిగింది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అక్కడ ఉన్న సిబ్బందికి చెప్పడం జరిగింది మెడికల్ స్టోర్ రూమ్ లో అత్యవసర మందులు ఒక కాటు మరియు పాముకాటుకు లభించు మెడిసిన్ ని పరిశీలించడం జరిగింది ఎక్స్పైరీ డేట్ ఉన్న మందులను విడిగా ఉంచి వాటిని నిర్వీర్యం చేయాలని అక్కడ ఉన్న సిబ్బందికి ఆదేశించడం జరిగింది అక్కడే ఉన్న అనారోగ్యంతో చూయించుకోవడానికి వచ్చిన వారిని వైద్య సేవలను ఏ విధంగా అందుతున్నాయో అడిగే తెలుసుకోవడం జరిగింది కూడా ఉన్నారు అక్కడ భూత్పూర్ తాసిల్దార్ కిషన్ కూడా ఉన్నారు

## జాతీయ రోడ్డు భదత్ర మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు రహదారి నిబంధనలపై అవగాహన

**- టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు.**




**నారాయణపేట మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్) :** జాతీయ రోడ్డు భదత్ర వారోత్సవాల సందర్భంగా ఈరోజు నారాయణపేట పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బోధిశీ సాయి తేజ రెడ్డి మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు లతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులకు రహదారి భదత్ర నిబంధనలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే రక్షణ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి గులాబీ పూలు అందజేసి సత్కరించడం ద్వారా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం వాహనదారుల్లో సానుకూల స్పందనను కలిగించింది.అలాగే, రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలంటూ వాహనదారులతో రోడ్డు భదత్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భదత్రపై ప్రజల్లో అవగాహన పెరిగి, ప్రమాదాలు తగ్గే దిశగా సహకారం అందుతుందని అధికారులు తెలిపారు.

## అంబులెన్స్‌కు దారి ఇవ్వడం ఎవరి బాధ్యత ? మానవతా విలువలు ఎక్కడ?

**హైదరాబాద్ జనవరి3( సమయం న్యూస్).:** నిర్లక్ష్యం ఎక్కడ జరుగుతుందో స్పష్టంగా చెప్పలేము. ఎందుకు ఇలాంటి ఘటనలు అప్పుడప్పుడు జరుగుతాయో కూడా కనిపెట్టలేకపోతున్నాం. కానీ ఈరోజు సాయంత్రం, కొద్దిసేపటి క్రితం చిలుకలగూడ చౌరస్తా వద్ద ఒక అంబులెన్స్ ట్రాఫిక్‌లో చాలాసేపు ఇరుక్కుపోయిన దృశ్యం ప్రత్యక్షంగా కనిపించింది.పేషెంట్ లేని అంబులెన్స్ అయితే ఒకలా అనుకోవచ్చు. కానీ పేషెంట్‌తో వెళ్తున్న అంబులెన్స్ ఇలా నిలిచిపోవడం నిజంగా బాధాకరం, ఆందోళనకరం.ఇది పూర్తిగా ట్రాఫిక్ సిబ్బంది నిర్లక్ష్యమే అని చెప్పలేం. అంబులెన్స్‌కు దారి ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదే కాదు, సాధారణ పౌరులమైన మనందరిదీ కూడా.ప్రాణాలను కాపాడే వాహనానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన మానవతా స్పృహ మనలో ఎందుకు కనిపించడంలేదు?ఒక్క నిమిషం ఆలస్యం ఒక ప్రాణాన్ని తీస్తుందన్న వాస్తవాన్ని మనం మర్చిపోతున్నామా?ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు మానవతా దృక్పథంతో స్పందించాలి. అదే సమయంలో సంబంధిత అధికారులు కూడా దీనిపై సీరియస్‌గా దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.అంబులెన్స్‌కు దారి ఇవ్వడం నియమం మాత్రమే కాదు, అది మనిషిగా మన బాధ్యత.

## పాథ్రమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కొమురవెల్లి జనవరి3( సమయం న్యూస్) :** కొమురవెల్లి మండల కేంద్రంలోని పాథ్రమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కొమురవెల్లి జాతర నేపథ్యంలో పత్రి ఆదివారం పత్ర్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.అటెండెన్స్ ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓపి రిజిస్టర్ రాయడంలో పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీసి సిబ్బంది, మెడిసిన్, పరీక్షలకు సంబంధించి ఎలాంటి సదుపాయాలకైన డిఎం అండ్ ఎచ్ ఓ దృష్టికి తీసుకురావాలని పిఎచ్ సి కి వచ్చే రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఫార్మసీ స్టోర్ కి వెళ్ళి మందులు తనికి చేశారు. కాలం చెల్లిన మందులు వాడకూడదని అన్ని మందులు ఎక్కువ మొత్తంలో ఉండాలని తెలిపారు. పి ఎచ్ సి లో శిక్షణ కోసం వచ్చిన నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ పుస్తకాల్లో చదివిన జ్ఞానాన్ని నేరుగా చూస్తూ మంచి శిక్షణ పొందాలని పజ్రలకు మంచి వైద్యం అందించాలని తెలిపారు.

## సావితిబ్రాయి పూలే ఆశయా సాధనకు కృషి చేస్తాం

● సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య



**పరిగి మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్) :** సావితిబ్రాయి పూలే జయంతి సందర్భంగా శనివారం సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని సావితిబ్రాయి పూలే విగహ్రానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య మాట్లాడుతూ..అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దీశాలి సావితిబ్రాయి పూలే అని అన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, చీకటి కాలంలో జ్ఞానాన్ని అందించిన గురువు, ఆత్మగౌరవ పత్రికగా నిలబడాలంటే స్త్రీకి విద్య అవసరమని గట్టిగా నమ్మిన వ్యక్తి , కులం గోడల్ని చీల్చిన దీశాలి, నిన్నటి భయాలపై రేపటి వెలుగు విరజిల్లేలా నిత్యము శమ్రించిన వీర యోధురాలు , పశ్ర్నించడం నేర్పిన స్వరం, భారత మహిళా ఉద్యమానికి ఓ పునాది, సామాజిక సంస్కరణకు మార్గదర్శి సావితిబ్రాయి పూలే జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యకమ్రంలో సిపిఎం నాయకులు ఎం.డి. హబీబ్, ఎహ్. సత్యయ్య. ఉపసర్పంచ్ రఘురామ్, లాలయ్య, వెంకటయ్య, మహబూబ్, చీమ్న, రాజు, శీక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సావితి బ్రాయి పూలే జయంతి వేడుకలు

● ఘనంగా జరుపుకున్న నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు



**కొడంగల్ మున్సిపల్, జనవరి,03(సమయం న్యూస్) :** ఘనంగా సావితిబ్రాయి పూలే జయంతిని నిర్వహించిన కొడంగల్ నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు బృందం.. ముందుగా స్కూల్ ఫౌండర్ వెంకటయ్య స్కూల్ పిన్రిపాల్ డివి.నరేష్ రాజ్, వైస్ పిన్రిపల్ సంతోష, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి సావితిబ్రాయి పూలే చితప్రటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే విద్యార్థులకు సావితిబ్రాయి జీవిత చరిత గురించి విద్యార్థి లకు తెలియజేశారు..సావితిబ్రాయి జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు..

## టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు

●ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం జనవరి3( సమయం న్యూస్).:** జనవరి 3 నుండి జనవరి 20 వరకు జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్పరీక్షల సందరరేగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 BNSSయాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఎలాంటి సభలు,సమావేశాలు, ర్యాలీలకు,మైకులు, డిజేలతో ఉరేగింపులు,ధర్నాలు లు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు.పరిక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యే నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కలుషిత నీటి ఫిర్యాదులను తగ్గించడానికి పత్ర్యేక కార్యాచరణ

- రోబోటిక్ టెక్నాలతో సమస్యల గుర్తింపు..
- రెండేళ్ల ఎంసీసీ ఫిర్యాదులపై విశ్లేషణ..
- రెండు నెలల్లో పాత పైపు లైన్ల మార్పు..
- సమీక్ష సమావేశం నిర్వహించిన ఎండీ అశోక్ రెడ్డి..

**హైదరాబాద్ జనవరి 3( సమయం న్యూస్). :** కలుషిత నీరు సరఫరాతో పజ్రలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జలమండలి వాటర్ పొల్యూషన్ ఫ్రీసిటీగా తీర్చి దిద్దడానికి పత్ర్యేక యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసింది. కలుషిత నీరు ఫిర్యాదులను 'జీరో'కు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎండీ అశోక్ రెడ్డి సంబంధిత అధికారులతో శనివారం ఖైరతాబాద్ పధ్రాన కార్యాలయంలో పత్ర్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వివిధ కారణాలతో పత్రినిత్యం కలుషిత నీరు ఫిర్యాదులు నమోదు అవుతాయని, వెంటనే అధికారులు స్పందించి.. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అయితే, ఎం సీ సీ కి అందే కలుషిత నీరు ఫిర్యాదులు ఏయే పాంత్రాల నుంచి అధిక ఫిర్యాదులు వచ్చాయో, తరచూ నమోదవుతున్న ఫిర్యాదుల పాంత్రాల వివరాలను సేకరించి సమస్య మూలాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.అలాగే.. డివిజన్ వారీగా కాలం చెల్లిన పైపు లైన్ల వివరాలు, కలుషిత నీరు నమోదయ్యే ఫిర్యాదుల ఆధారంగా, ఒకటి కంటే ఎక్కువ సార్లు ఫిర్యాదులు అందే పాంత్రాల్లో పైపు లైన్ల వివరాలను సేకరించాలని చెప్పారు. ఆ పాంత్రాల్లో పైపు లైన్ల పటిష్టతను అంచనా వేసి మార్చడానికి పణ్రాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు, కాలం చెల్లిన పైపు లైన్ల స్థానంలో కొత్త పైపు లైన్ల నిర్మాణం చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేయడానికి సరైన కార్యాచరణ వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రానున్న రెండు నెలల్లో పైప్ లైన్ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయడానికి సిద్ధం కావాలని అధికారులను కోరారు. దానికి సంబంచిన కొత్త పైప్ లైన్ నిర్మాణ పనుల అంచనాలు వెంటనే సమర్పించి ఆమోదం పొందాలని సూచించారు.

ఇప్పటికే కలుషిత నీరు కనిపెట్టేందుకు.. జలమండలి ఇప్పటికే కలుషిత నీరు, లీకేజీలు అరికట్టడానికి జలమండలి రోబోటిక్ టెక్నాలజీతో పనిచేసే పొల్యూషన్స్ ఐడెంటిఫికేషన్ మెషిన్ అనే యంతాన్ర్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దీన్ని పైప్ ఇన్ స్పెక్షన్ కెమెరా సిస్టం అని కూడా అంటారని దీని ద్వారా కలుషిత నీటి సరఫరా, లీకేజీలను త్వరగా గుర్తించి సమస్యలను పరిష్కరిస్తామని అని చెప్పారు.

# విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

● రవాణాశాఖ అధికారులు



**అదిలాబాద్ జనవరి3( సమయం న్యూస్). :** జాతీయ రహదారి భదత్రా మాసోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని ఖానాపూర్ పభ్రుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం)లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యకమ్రాన్ని నిర్వహించారు. విద్యార్థులకు రహదారి భదత్రా నియమాలు, వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన జాగత్ర్తలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగ పామ్రు ఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే రహదారి భదత్రపై అవగాహన పెంపొందించుకుంటే రోడ్డు పమ్రాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు. రోడ్డు పమ్రాదాల నివారణకు పత్రి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, రహదారి భదత్రా నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యకమ్రంలో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు హరిందక్రుమార్, నిహారిక విద్యార్థులను ఉద్దేశించి పస్రంగించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. పాఠశాల పధ్రానోపాధ్యాయులు ఎం.ఎ. వకీల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, రవాణా, పోలీస్, మెడికల్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, జనవరి-03( సమయం న్యూస్).:** యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు అనిలిజిల్లా కలెక్టర్హాకోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.యాసంగిహాపంట సాగు విస్తీరం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేలహామెట్రిక్ టన్నుల యూరియాహాఅవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకుహా15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని,హామార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటిం గ్సొసైటీస్) ,ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకుహాఅందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మనహాపెద్దపల్లి జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు.హాజిల్లా లోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చని తెలిపారు ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగిం చేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయిం పుల కోసంహావ్యసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడంహాజరుగుతుందని అన్నారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం,హాజిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# మున్సిపాలిటీ ఓటర్ల జాబితాలో లోపాలు సరి చేయండి

కలెక్టర్‌కు సీపీఐ ఫిర్యాదు

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల వార్డుల విభజన, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలపై భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరు వెంకటేష్ ధోత్రేకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శించిన జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని నాయకులు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తెచ్చారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే వార్డుల విభజన చేశారని ఆరోపించారు. భౌగోళిక సరిహద్దులను పట్టించుకోకుండా కేవలం ఇంటి నెంబర్ల ఆధారంగా ఓటర్లను కేటాయించడం వల్ల ఒక వార్డు ఓటర్లు మరో వార్డులోకి మారారని తెలిపారు. ఒకే ఇంటి నంబరు గల ఓటర్లు వేర్వేరు వార్డుల్లో ఉండటం వల్ల ప్రజలు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని, ఇది స్వేచ్ఛాయుత ఎన్నికలకు విఘాతమని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలో అధికారిక వార్డు మ్యాపులు ప్రజలకు అందుబాటులో లేకపోవడంపై ఆయన మండిపడ్డారు. మ్యాపులు లేకుండా విభజన సరైనదే అని ఎలా నమ్మాలని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని భౌగోళిక సరిహద్దులు, రికార్డుల ఆధారంగా వార్డుల విభజనను పున'పరిశీలించాలని డిమాండ్ చేశారు. లోపాలు సవరించిన తర్వాతే వార్డు మ్యాపులతో కూడిన ఓటర్ జాబితాను ప్రకటించాలని కోరారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన రెండు పథకాలను సద్వినియోగం చేసుకోండి..

నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎ.రషీద్.



**నారాయణపేట, జనవరి,03(సమయం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల అభ్యున్నతి కోసం రెండు కొత్త పథకాలను మళ్ళీ ప్రారంభించిందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎ.రషీద్ కోరారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు, విడాకులు పొందినవారు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి ₹50,000 సాయం.,రేవంతన్నా కా సహారా మిస్కీన్ల కోసం ఫఖిర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కోసం ఒక్కొక్కరికి ₹1.00 లక్ష గ్రాంట్ ను కేటాయించడం జరిగిందన్నారు.. కావున అర్హత కలిగిన మైనారిటీ మహిళలు, ఫఖిర్, దుదేకుల వారు తమ ఆన్ లైన్. రిజిస్ట్రేషన్ల వివరాలు ..ప్రారంభం : 05-01-2026,(10:30 చివరి తేదీ : 10-01-2026 (11:50 వరకు offline దరఖాస్తులు పరిగణలోకి తీసుకోరు.దరఖాస్తులను ఆన్లైన్ లో tgobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఈసదవకాశాన్ని మైనారిటీ మహిళలు, ఫఖీర్, దుదేకుల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి, (కలెక్టరేట్ కాంప్లెక్స్) ని సంప్రదించండి.(.రషీద్) జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి,నారాయణపేట.



# వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్

**న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన**

**రిషబ్ పంత్‌కు బీసీసీఐ మరోసారి అవకాశం**

**పర్యటనలో మూడు వన్డేలు ఆడనున్న భారత్**

**మొదటి వన్డే జనవరి 11న వడోదరలో ప్రారంభం**

న్యూజిలాండ్‌తో త్వరలో జరిగే వన్డే సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును అధికారికంగా ప్రకటించింది. వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్ కాగా.. శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. అంతేకాకుండా వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు కూడా బీసీసీఐ అవకాశం ఇచ్చింది.అయితే వన్డే సిరీస్‌కు శ్రేయస్ అయ్యర్ ఎంపికైనా.. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే అతడు తుది జట్టులో ఉండి మ్యాచ్‌లు ఆడతాడు. అలాగే, హార్దిక్ పాండ్యా ఒక మ్యాచ్‌లో పది ఓవర్లు బౌలింగ్ చేయడానికి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఇంకా అనుమతి పొందలేదు. ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచకప్ ఉండటంతో అతడిపై పడే భారాన్ని కంట్రోల్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా పేర్లు లేకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే హార్దిక్‌ను ఎందుకు ఎంపిక చేయలేదనే విషయంపై బీసీసీఐ స్పష్టతనిచ్చింది. పాండ్యాను వన్డే సిరీస్‌కు దూరం పెట్టడం వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయన 'వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్' అని బీసీసీఐ తెలిపింది. ఒక వన్డే మ్యాచ్‌లో హార్దిక్ వరుసగా 10 ఓవర్లు బౌలింగ్ చేసేంత ఫిట్‌నెస్‌తో ప్రస్తుతం లేరని, వైద్య బృందం ఆయనకు పూర్తి స్థాయిలో బౌలింగ్ చేయడానికి అనుమతి ఇవ్వలేదని సమాచారం. 2026లో జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, హార్దిక్ కీలక ఆటగాడు కాబట్టి ఆయనపై ఒత్తిడి పడకుండా విశ్రాంతిని ఇచ్చారు. బుమ్రా విషయంలో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరించారు. వెన్ను గాయం కారణంగా గత కొంతకాలంగా ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వచ్చారు. అంతేకాకుండా ఆయనకు వైస్ కెప్టెన్ బాధ్యతలను కూడా అప్పగించారు. అయితే ఆయన ఆడటం అనేది ఫిట్‌నెస్ రిపోర్ట్సుపై ఆధారపడి ఉంటుంది.సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఈ వన్డే సిరీస్‌లో భాగమయ్యారు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీని మరోసారి సెలక్టర్లు పక్కన పెట్టారు. అలాగే దక్షిణాఫ్రికాపై సెంచరీ చేసిన రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా చోటు దక్కలేదు. భారత్‌లో న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా మూడు వన్డేలు జరుగుతాయి. మొదటి వన్డే జనవరి 11 (ఆదివారం)న వడోదరలో జరుగుతుంది. రెండో వన్డే జనవరి 14న (బుధవారం)



రాజ్‌కోట్‌లో, మూడో వన్డే జనవరి 18 (ఆదివారం)న ఇండోర్‌లో జరగనుంది. ఇక టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎంపిక చేసిన జట్టే.. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడనుంది.

**భారత జట్టు ఇదే..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ.



# శతక్కొట్టిన హార్దిక్ పాండ్యా..

**విదర్భతో మ్యాచ్‌లో 68 బంతుల్లో సెంచరీ**

**విజయ్ హజారే ట్రోఫీలో దుమ్ములేపుతున్న పాండ్యా..**

విజయ్ హజారే ట్రోఫీలో టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా దుమ్ములేపుతున్నాడు. బరోడా తరుపున బరిలోకి దిగిన పాండ్యా విదర్భతో మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు. కేవలం 68 బంతుల్లో అతడు సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు.రాజ్‌కోట్ వేదికగా బరోడా, విదర్భ జట్లు శనివారం తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన బరోడా జట్టు.. మొదట బ్యాటింగ్‌కు దిగింది. విదర్భ బౌలర్ల ధాటికి 71 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అమిత్ పాసీ (0), నిత్యా పాండే (15), ప్రియాన్ను మొలియా (16), అతిత్ షేత్ (21), జితేశ్ శర్మ (9)లు విఫలం అయ్యారు. ఈ దశలో ఏడో స్థానంలో హార్దిక్ పాండ్య (133; 92 బంతుల్లో 8 ఫోర్లు, 11 సిక్సర్లు) బ్యాటింగ్‌కు వచ్చాడు. తన సోదరుడు, కెప్టెన్ కృనాల్ పాండ్యా (23) పాండ్యాతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యతను భుజాన వేసుకున్నాడు. ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలో 44 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకున్నాడు. ఆ తరువాత వేగం పెంచిన పాండ్యా మరో 24 బంతుల్లోనే మూడు అంకెల స్కోరు చేరుకోవడం గమనార్హం. కాగా.. లిస్ట్ ఏ క్రికెట్‌లో హార్దిక్‌కు ఇదే తొలి సెంచరీ కావడం విశేషం. భారత్ తరుపున 94 వన్డేలు ఆడిన పాండ్యా వీటితో కలిపి 119 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడాడు. 2020లో కాన్‌బెర్రాలో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో 92 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇప్పటి వరకు అదే అతడికి అత్యధిక స్కోరు కాగా.. తాజా మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు.ఈ మ్యాచ్‌లో హార్దిక్ ఏడో నెంబర్లో బ్యాటింగ్‌కు వచ్చాడు. అతడు క్రీజులోకి వచ్చే సమయానికి బరోడా జట్టు 71 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితిలో హార్దిక్ నెమ్మదిగానే ఆడాడు. తొలుత నెమ్మదిగా ఆడినా ఆ తర్వాత పాండ్య గేరు మార్చాడు. ఒక దశలో 62 బంతుల్లో అతడు చేసింది 66 పరుగులే. కానీ, పార్థ్ రేఖడే వేసిన 38వ ఓవర్‌లో హార్దిక్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ ఓవర్లో అతడు వరుసగా ఐదు సిక్స్‌లు, ఒక ఫోర్ (6, 6, 6, 6, 6, 4) బాదేశాడు. ఏకంగా 34 పరుగులు వచ్చాయి. దీంతో ఇదే ఓవర్లో హార్దిక్ సెంచరీ కంప్లీట్ అయ్యింది. అలా ఆ ఓవర్‌కు ముందు 62 బంతుల్లో 66 పరుగులు చేసిన పాండ్య తదుపరి 6 బంతుల్లో సెంచరీని పూర్తి చేశాడు. కాగా, లిస్ట్ ఏ క్రికెట్‌లో హార్దిక్‌కు ఇదే తొలి సెంచరీ కావడం విశేషం.

# సంజూ శాంసన్ అద్భుతమైన సెంచరీ



కేరళ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ మరోసారి తన బ్యాట్‌తో గర్జించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్‌లో తాను ఆడిన మొదటి మ్యాచ్‌లోనే అద్భుతమైన సెంచరీతో కదం తొక్కాడు. న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం టీమిండియాను ఎంపిక చేస్తున్న తరుణంలో, సంజూ చేసిన ఈ సెంచరీ ఇప్పుడు సెలక్టర్లకు పెద్ద సవాలుగా మారింది. జార్ఖండ్‌తో జరిగిన ఈ హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సంజూ క్లాస్ ఇన్నింగ్స్ ఫ్యాన్స్‌కు కనువిందు చేసింది. అహ్మదాబాద్ వేదికగా జార్ఖండ్‌తో జరిగిన ఐదో రౌండ్ పోరులో సంజూ శాంసన్ తన విశ్వరూపాన్ని చూపించాడు. జార్ఖండ్ నిర్దేశించిన 312 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేరళ ఓపెనర్ రోహన్ కున్నుమ్మల్ (124) తో కలిసి సంజూ ఇన్నింగ్స్‌ను పరిగెత్తించాడు. వీరిద్దరూ కలిసి మొదటి వికెట్‌కు ఏకంగా 212 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సంజూ కేవలం 90 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. మొత్తం 95 బంతులు ఆడిన సంజూ, 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 101 పరుగులు చేసి టీమ్ ఇండియా సెలక్టర్లకు గట్టి సంకేతాలు పంపాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ జట్టులో కుమార్ కుశాగ్ర విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 137 బంతుల్లో 7 సిక్సర్లు, 8 ఫోర్లతో 143 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. జార్ఖండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో నిరాశపరిచినప్పటికీ, కుశాగ్ర, అనుకూల్ రాయ్ (72) పుణ్యమా అని ఆ జట్టు 311 పరుగులు చేసింది. అయితే, ఇంత పెద్ద టార్గెట్‌ను కూడా సంజూ, రోహన్ జంట చాలా సులువుగా మార్చేశారు. రోహన్ కేవలం 78 బంతుల్లోనే 11 సిక్సర్లతో 124 పరుగులు చేయడం విశేషం. సంజూ శాంసన్ ఇప్పటివరకు భారత్ తరపున 16 వన్డేలు ఆడి 510 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గమనించదగ్గ విషయం ఏంటంటే.. వన్డేల్లో సంజూ స్ట్రైక్ రేట్ దాదాపు 100గా ఉంది. 2023 డిసెంబర్‌లో చివరిసారిగా వన్డే ఆడిన సంజూ, ఆ తర్వాత టీ20ల్లో మూడు సెంచరీలు బాది భీభత్సమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో కూడా సెంచరీ సాధించడంతో, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్‌లతో పాటు మూడో వికెట్ కీపర్‌గా సంజూ పేరును సెలక్టర్లు పరిశీలించాల్సి ఉంటుంది. జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే జట్టును ప్రకటించనుంది. సాధారణంగా వన్డేల్లో పంత్, రాహుల్‌లకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది. కానీ, సంజూ ప్రస్తుతం ఉన్న ఫామ్ చూస్తుంటే అతడిని పక్కన పెట్టడం సెలక్టర్లకు తలకు మించిన భారమే. పైగా టాప్ ఆర్డర్‌లో ఎవరైనా సీనియర్లు విశ్రాంతి తీసుకుంటే, సంజూను ఒక స్పెషలిస్ట్ బ్యాటర్‌గానైనా జట్టులోకి తీసుకోవాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

# బంగ్లా ఆటగాడిని రిలీజ్ చేయండి'

## కేకేఆర్‌కు బీసీసీఐ ఆదేశం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలంలో బంగ్లాదేశ్ ఫాస్ట్‌బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకోవడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ముస్తాఫిజుర్‌ను తమ జట్టు నుంచి రిలీజ్ చేయాలని కేకేఆర్‌ను ఆదేశించింది. ఒకవేళ వారు ప్రత్యామ్నాయంగా మరొక ప్లేయర్‌ను కోరితే దానికి కూడా అనుమతిస్తుందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తాజా పరిణామాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ నిర్ణయాన్ని బీజేపీ నేత సంగీత్ సింగ్ సోమ్ స్వాగతించారు. భారతదేశంలోని 100 కోట్ల మంది సనాతనుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలని తెలిపారు. 100 కోట్ల మంది భావోద్వేగాలను తేలికగా తీసుకోలేమని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న హిందువుల విజయమని అన్నారు. సనాతనుల మనోభావాలకు విరుద్ధంగా వెళ్లకూడదని ఎస్ఆర్‌కే అర్థం చేసుకున్నారని అన్నారు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో రికార్డు ధర రూ.9.2 కోట్లకు ముస్తాఫిజుర్‌ను కేకేఆర్ దక్కించుకుంది. రెహమాన్ 2016లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. 60 మ్యాచ్‌లాడి 65 వికెట్లు తీశాడు. కాగా, బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడుల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లను తీసుకోవడంపై విమర్శలు మొదలయ్యాయి. ఈ విషయంపై గురువారం బీసీసీఐ వర్గాలు స్పందించినట్లు వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడకుండా నిరోధించడంపై తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదని పేర్కొన్నాయి. ఇది తమ చేతుల్లో లేని వ్యవహారమని, దీనిపై ఇంతకుమించి మాట్లాడటానికి ఏమీ లేదని వెల్లడించాయి. తాజాగా జట్టు నుంచి రిలీజ్ చేయాలని ఆదేశించింది. దీంతో కేకేఆర్ ముస్తాఫిజుర్ స్థానంలో సరైన ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఈ వివాదల వేళ తమ జట్టు ఆడే సిరీస్‌లపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) కీలక ప్రకటన చేసింది. అందులో భారత్‌తో షెడ్యూల్‌ను కూడా ఉంది. భారతతో ఆగస్టు-సెప్టెంబరు మధ్య మూడు వన్డేలు, మూడు టీ20 సిరీస్‌లు ఆడనున్నట్లు పేర్కొంది. గత ఏడాది రెండు జట్ల మధ్య సిరీస్‌లు జరగాల్సి ఉండగా, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ ఆగస్టు టూర్‌తో అది భర్తీ కానుందని బీసీబీ ప్రకటించింది. మరోవైపు ముస్తాఫిజుర్‌ను కేకేఆర్ తీసుకోవడంపై తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ ఎంపికపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా కేకేఆర్ సహ యజమాని షారుక్ ఖాన్‌పై ఆధ్యాత్మిక గురువు దేవకీనందన్ ఠాకూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బంగ్లాదేశ్‌లో హిందువులు హత్యలు, దాడులకు గురవుతున్న పరిస్థితుల్లో అక్కడి ఆటగాడిని జట్టులోకి తీసుకోవడం అమానుషమని అన్నారు. షారుక్ ఖాన్ దేశానికి క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇలియాసి డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలను ఖండిస్తూ ప్రకటన చేయాలని, ముస్తాఫిజుర్‌ను జట్టు నుంచి తొలగించాలని ఆయన కోరారు. శివసేన నేత సంజయ్ నిరుపమ్ కూడా షారుక్ ఖాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశమంతా బంగ్లాదేశ్‌పై ఆగ్రహంగా ఉందని, ఇలాంటి సమయంలో బంగ్లాదేశీ ఆటగాడు జట్టులో ఉంటే, అది షారుక్ ఖాన్‌కే ప్రమాదంగా మారొచ్చని అన్నారు. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనేత్ స్పందించారు. 'ముందుగా బంగ్లాదేశీ ఆటగాళ్లను ఐపీఎల్ వేలంలోకి ఎవరు అనుమతించారు? దీనికి బీసీసీఐ, ఐసీసీ సమాధానం చెప్పాలి. ఐసీసీ చీఫ్ దీనిపై స్పష్టత ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు.

# ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు సెంచరీలు

**రికార్డులు తిరగరాస్తున్న పడిక్కల్**

**విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత సెంచరీ**



టీమిండియా తలుపు తడుతున్న మరో యువ కెరటం దేవదత్ పడిక్కల్. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్‌లో పడిక్కల్ తన బ్యాట్‌తో పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. శనివారం త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో పడిక్కల్ మరో అద్భుతమైన సెంచరీ బాదాడు. కేవలం ఐదు మ్యాచ్‌ల్లోనే ఇది ఆయనకు నాలుగో సెంచరీ కావడం విశేషం. ఈ అసాధారణ ఫామ్ చూస్తుంటే, త్వరలో జరగబోయే న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో పడిక్కల్‌కు చోటు ఖాయమనిపిస్తోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో త్రిపురతో జరిగిన ఐదో రౌండ్ మ్యాచ్‌లో కర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. మొదట బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (5), కరుణ్ నాయర్ (0) ఒకే ఓవర్లో అవుట్ కావడంతో జట్టు కష్టాల్లో పడింది. అయితే పడిక్కల్ ఏమాత్రం తొందరపడకుండా స్మరణ్ రవిచంద్రన్ (70) తో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 120 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 108 పరుగులు చేసి జట్టు 332 పరుగుల భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో పడిక్కల్ ఫామ్ చూస్తుంటే బౌలర్లు గజగజ వణికిపోతున్నారు. టోర్నీలో ఆయన జార్ఖండ్‌పై 147 పరుగులు, కేరళపై 124 పరుగులు, పుదుచ్చేరిపై 113 పరుగులు, తాజాగా త్రిపురపై 108 పరుగులు. కేవలం తమిళనాడుపై మాత్రమే 22 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఒకే టోర్నమెంట్‌లో వరుసగా సెంచరీలు బాదుతూ విరాట్ కోహ్లీ, పృథ్వీ షా వంటి ఆటగాళ్ల రికార్డుల సరసన చేరుతున్నాడు. పడిక్కల్ క్లాసిక్ బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే ప్రత్యర్థి జట్టుకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. దేవదత్ పడిక్కల్ కేవలం ఈ టోర్నీలోనే కాదు, ఓవరాల్‌గా లిస్ట్-ఏ (వన్డే ఫార్మాట్) క్రికెట్‌లో భీభత్సమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 37 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 13 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు బాదాడు. అంటే ఆడిన ప్రతి మూడు ఇన్నింగ్స్‌ల్లో ఒక సెంచరీ చేస్తున్నాడన్నమాట. ఆయన బ్యాటింగ్ సగటు 80 కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇంతటి కన్సిస్టెన్సీ ఏ ఇతర యువ ఆటగాడిలోనూ కనిపించడం లేదు. అందుకే ఆయనను టీమ్ ఇండియాలో చేర్చుకోవాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. దీనికోసం బీసీసీఐ సెలక్టర్లు త్వరలోనే జట్టును ప్రకటించబోతున్నారు. వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అనారోగ్యం, ఇతర సీనియర్ల విశ్రాంతి వంటి కారణాల వల్ల పడిక్కల్‌కు ఓపెనర్‌గా లేదా మూడో నంబర్‌లో అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ఈ కుర్రాడికి ఇప్పుడు అవకాశం ఇవ్వకపోతే అన్యాయం చేసినట్టే అని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# మన శంకరవరప్రసాద్ గారు కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు.

# గ్లామర్‌తో కట్టిపడేస్తున్న కేతికా శర్మ..

ఈ మధ్యకాలంలో కాస్త సమయం దొరికితే చాలు హీరోయిన్స్ వెకేషన్ కి వెళ్తున్నారు. కొంతమంది ఫ్యామిలీతో వెళ్తే మరికొంతమంది సింగిల్ గా వెళ్లి తమ సమయాన్ని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇంకొంతమంది ఫ్రెండ్స్ తో వెళ్తూ అక్కడి వీధులు చుట్టేస్తూ మరింత ఆనందాన్ని పొందుతున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు చాలామంది షిప్ ప్రయాణం చేస్తూ అక్కడే తమ అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో బ్యూటీ కూడా షిప్ లో ప్రయాణిస్తూ తన అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను ఉక్కిరిబిక్కిరి చేసింది. తన అందాలతో కుర్రాళ్లకు గాలం వేస్తూ చెమటలు పట్టించింది. ఆమె ఎవరో కాదు ప్రముఖ బ్యూటీ కేతిక శర్మ. తాజాగా వెకేషన్ కి వెళ్ళిన ఈమె సముద్ర యానం చేస్తూ షిప్ నుండి కొన్ని ఫోటోలను ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. అందులో ఈమె షేర్ చేసిన ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అమ్మడి అందాలకు ఫిదా అవుతున్నారు. చాలా రోజుల తర్వాత కేతిక శర్మ మంచి గ్లామర్ ట్రీట్ ఇచ్చిందని కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం కేతిక శర్మ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తున్నాయి. చాలా రోజుల తర్వాత కేతిక ఇలా అందాలు ఆరబోయడంతో కామెంట్ బాక్స్ లో అభిమానులు ఫైర్ ఎమోజీలతో నింపేస్తున్నారు. 1995 డిసెంబర్ 24న ఇండియాలోని న్యూఢిల్లీలో జన్మించిన ఈమె చదువు పూర్తి అయిన తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ డబ్స్ మాష్ వీడియోల ద్వారా సోషల్ మీడియాలో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ వీడియోలతోనే దర్శకుల కంట్లో పడి కెరియర్ ను మొదలుపెట్టింది .తొలిసారి 2021లో పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరీ హీరోగా నటించిన రొమాంటిక్ అనే సినిమాలో హీరోయిన్గా అవకాశం దక్కించుకొని.. నటన రంగ ప్రవేశం చేసింది. ఈమె నటనపై విమర్శకులు ప్రశంసలు కురిపించడమే కాకుండా ఆశాజనకంగా నటించింది అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.




# రజనీతో కమల్ మూవీ

## డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.

# చైతన్యరావు దిల్ దియా మూవీ పోస్టర్ విడుదల




కీడా కోలా, ఘాటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో చైతన్య రావు ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఆయన కథానాయకుడిగా దర్శకుడు కె. క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఒక నూతన చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు 'దిల్ దియా' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చైతన్య సోఫాలో నగ్నంగా కూర్చోవడం చాలా విభిన్నంగా అనిపిస్తుంది. ఈ సినిమా థీమ్‌ను ప్రతిబింబించేలా ఫస్ట్ లుక్ ఉండటంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. చైతన్య రావు ఈ సినిమాలో గత చిత్రాల కంటే భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటం విశేషం. శ్రియాస్ చిత్రాస్, ఎ.పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. క్రాంతి మాధవ్ మార్క్ ఎమోషన్స్, చైతన్య రావు నటన ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ మరియు విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.





# గందరగోళంలోకి నెట్టేసిన శ్రద్ధా

'సాహో' చిత్రంతో తెలుగు వారికి సుపరిచితమైన నటి శ్రద్ధా కపూర్. తనదైన అందం, నట ప్రతిభతో యువహృదయాలను గెలుచుకున్న ఈ బ్యూటీని ఆరాధించని బోయ్స్ లేరంటే అతిశయోక్తి కాదు. శ్రద్ధా ఇటీవల స్త్రీ2 లోను అద్భుత నటనతో ఆకట్టుకుంది. హారర్ సినిమాలో శ్రద్ధా నటనకు మంచి మార్కులే పడ్డాయి. తదుపరి క్రిష్ 4లోను శ్రద్ధా కపూర్ నటించనుంది. ఇక శ్రద్ధా నిరంతర ఇన్ స్టా పోస్టులు ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారుతున్నాయి. ఈ భామ తాజాగా పింక్ ఫ్రాక్ ధరించిన ఓ అందమైన ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసి, దాంతో పాటే ఒక కొటేషన్ కూడా ఇచ్చింది. "గులాబ్ అంటే గులాబీ, గులాబీలు ఎరుపు, ఎరుపు అంటే లాల్, కానీ గులాబీ అంటే పింక్? సరైన గందరగోళం" అని ఒక కవితను రాసింది. అయితే ఈ కవిత్వం పాఠకుల్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టింది. శ్రద్ధాను సోషల్ మీడియాల్లో అనుసరిస్తున్న లక్షలాది మంది కన్ఫ్యూజన్ లోకి వెళ్లిపోయారు. ఈ రంగు-పద విరుద్ధతను హైలైట్ చేసిన విధానం ఆకర్షణీయంగా ఉన్నా, శ్రద్ధా లోతైన పరిభాషను అర్థం చేసుకోవడం కుర్రాళ్ల వల్ల కాలేదు. 'గులాబ్' అనే పువ్వుకు మూలం రోజ్. చాలా గులాబీలు ఎరుపు రంగులో ఉంటాయి... అని కూడా ఇందులో వివరంగా ఉంది. అయితే శ్రద్ధా విసిరిన పజిల్‌ను పూరించడానికి ప్రయత్నించిన అభిమానులు ఇంకా కన్ఫ్యూజన్ లోనే ఉన్నారు. శ్రద్ధా 9.3 కోట్ల మంది ఫాలోవర్లతో భారతీయ చిత్రపరిశ్రమలో క్రేజీ హీరోయిన్ గా వెలిగిపోతోంది. ఈ పోస్ట్ చేసిన మొదటి 60 నిమిషాల్లోనే 10,000 కంటే ఎక్కువ కామెంట్లు వినిపించాయి. ఈ పోస్ట్‌కి సోషల్ మీడియాల్లో ఫ్యాన్స్ ఛమత్కారంగా స్పందించారు. శ్రద్ధ మాత్రమే భాషా సంక్షోభాన్ని ఇంత సౌందర్యంగా కనిపించేలా చేయగలదు! అని ఒకరు రాసారు. చాలామంది ఆమె 'స్త్రీ' వ్యక్తిత్వాన్ని ప్రస్తావించారు. గులాబీ-గులాబీ తర్కం కంటే ఓ 'స్త్రీ' రహస్యాన్ని కనుగొనడం సులభం అని కొందరు సరదాగా వ్యాఖ్యానించారు. మొత్తానికి శ్రద్ధా ఫజిల్ తాలూకా గందరగోళం నుంచి బయటపడటం ఎవరి వల్లా కాలేదు!

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం..

# మేకిన్ ఇండియాకి మద్దతిద్దాం

**ఖాదీని ఆదరిద్దాం.. గ్రామీణ ప్రాంత తయారీ వస్తువులను ప్రోత్సహిద్దాం**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేద్దాం**

**భవిష్యత్ తరాలకు మన వారసత్వంగా ఖాదీ ఉత్పత్తులను అందిద్దాం**

**10 రోజుల పాటు ఖాదీ మహోత్సవ ఎగ్జిబిషన్**

**ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ:** ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించి మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామీణ భారతాన్ని నిర్మిద్దాం అని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. స్థానిక పంటకాలువ రోడ్డులోని మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర స్థాయి ఖాదీ మహోత్సవ్ – 2025–2026లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరంలో ఏర్పాటు చేసిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుండి అనేకమంది హస్తకళాకారులు, పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి నగరానికి తరలి వచ్చారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'మేక్ ఇన్ ఇండియా', 'స్వదేశీ వస్తువుల వినియోగం' అనే లక్ష్యాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఎంతోమంది యువతీ యువకులు సబ్సిడీ లోన్లు పొంది, స్వయం ఉపాధి సాధిస్తూ సొంత కాళ్లపై నిలబడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే ప్రధాని మోదీ ఆశయానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర' లక్ష్యానికి లోకల్ బ్రాండ్‌లను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నగర ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఇక్కడి స్టాళ్లను మరియు హస్తకళాకారులను ప్రోత్సహించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. భావితరాలకు మన వారసత్వంగా ఖాదీ వస్తువులను అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలా ప్రోత్సహించడం వల్ల తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు లభించి వారి జీవనోపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందేలా ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర సంచాలకులు డా.ఎస్. గ్రీప్ మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో పీఎంఈజీపి ఖాదీ మార్కెటింగ్ రాష్ట్రస్థాయి సంయుక్త మార్కెటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఎగ్జిబిషన్ 10 రోజులపాటు నగర ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను నగర ప్రజలు సందర్శించి కొనుగోలు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులచే 100కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రదర్శనలో ఖాదీ వస్త్రాలు, చేతివృత్తుల వారి నైపుణ్యంతో తయారైన విభిన్న రకాల ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉంటాయని కె.వి.ఐ.సి సంచాలకులు డా. ఎస్. గ్రీప్ తెలియజేశారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ సహాయ సంచాలకుల ఆర్.ఎల్. ఎన్. మూర్తి మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద తయారైన ఉత్పత్తులకు ఈ ఎగ్జిబిషన్ లో మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెట్పీసీ చెర్ పర్సన్ గద్దె అనురాధ, స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణ, పరిశ్రమల శాఖ స్పెషల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు, కేవీఐసీ సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవంతంగా విద్యార్థుల సంకల్పం ర్యాలీ

**డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన**

**విజేతలకు బహుమతులు అందజేసిన న్యాయమూర్తి భరణి**




**నర్సీపట్నం:** మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్పం కార్యక్రమానికి వివిధ వర్గాల నుంచి అనూహ్య స్పందన లభించింది. అబిద్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి డి.భరణి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను పోలీసులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా యువతలో మార్పు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోందని, ఎన్డిపిఎస్ కేసుల్లో రిమాండ్‌కు పంపే సంఖ్య తగ్గిందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించి మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అలవాట్లు లేని వారు ఎక్కడ పని చేసినా జీవితంలో తప్పక రాణిస్తారని అన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు గంజాయికి వ్యతిరేకంగా పోలీస్ సిబ్బంది 52 రోజులు సుదీర్ఘ ప్రయాణం చేసి నిర్వహించిన అభ్యుదయం సైకిల్ ర్యాలీ ఉత్తరాంధ్రలో విజయవంత మైందన్నారు. అల్లూరి జిల్లా నుంచి గంజాయి రవాణా జరగకుండా పర్మినెంట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఇప్పటికే అనేక విద్యాసంస్థలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని చెప్పారు. గంజాయి గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సమాచారం ఆధారంగా గంజాయి రవాణా చేసే వారిని, పండించే వారిని సైతం విస్మరించేది లేదని వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హత్య చేసిన వాళ్లకు గరిష్టంగా 14 ఏళ్ల జైలు శిక్ష ఉంటుందని, అయితే గంజాయి రవాణా చేస్తే 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు మహిళా న్యాయమూర్తి భరణి, డీఎస్పీ శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. అనంతరం వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ నినాదాలు చేస్తూ మాదక ద్రవ్యాలు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అబిద్ సెంటర్ నుంచి పెదబొడ్డేపల్లి జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐలు రేవతమ్మ, షేక్ గఫూర్, అప్పన్న, ఎస్ఐలు రాజారావు, ఉమామహేశ్వర రావు, రమేష్, రామారావు, తారకేశ్వరరావుతో పాటు డివిజన్ స్థాయి వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గీతా మందిరంలో దీపోత్సవం



**చల్లపల్లి:** స్థానిక శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలోని గీతామందిరంలో ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం పౌర్ణమి సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విష్ణుసహస్రనామ పారాయణ, తిరుప్పావైపాశుర ప్రవచన జరిగింది. నూజెండ్ల సత్యనారాయణ కుమారి దంపతులు పూజా కార్యక్రమాలు చేశారు. గర్భాలయంలో శ్రీవెంకటేశ్వరుని దర్శనం రూపంలో, శ్రీవెంకటేశ్వరుడు, తిరునామానం, శంఖుచక్రాలు, సింహద్వారం, తలుపులు తీసినట్లుగా రంగవల్లికలతో వేసిన ముగ్గు విశేష ఆకర్షణగా నిలవగా, ముగ్గు చుట్టూ 108 జతల ప్రమిదలు ఉంచి దీపోత్సవం చేశారు. కొల్లిపర నళిని, దేసు మాధురి, ప్రసీద, పరిమళ, శైలజ, భారతి, కాంచనలు ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమాలను సంఘ కార్యదర్శి వరదా హరిగోపాల్, తమ్మన సతీష్ కుమార్, కొల్లిపర సాంబశివరావు, విస్సంశెట్టి మారుతి, తమ్మన సాంబ తదితరులు పర్యవేక్షించారు.

## వైభవంగా శివ ముక్కోటి



**చల్లపల్లి:** శివముక్కోటిని శనివారం శివాలయాల్లో వైభవంగా నిర్వహిం చారు. ప్రముఖ శైవక్షేత్రం నడకుదురు శ్రీపృధ్వీశ్వర క్షేత్రంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. చల్లపల్లి శ్రీఅన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయం, లక్ష్మీపురంలోని శ్రీదుర్గాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు తరలివెళ్లి శివారాధనలో పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు ఆద్యురాలు సావిత్రిభాయి పూలే



**చల్లపల్లి:** స్త్రీ విద్యకు ఆద్యురాలు సావిత్రిభాయి పూలే అని విశ్రాంత ఈవోఆర్డీ, పూలే..అంబేద్కర్ చైతన్యవేదిక కన్వీనర్ దాసి సీతారామరాజు అన్నారు. సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిభాయి పూలే జయంతిని శనివారం చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామరాజు మాట్లాడుతూ, భర్త ప్రోత్సాహంతో చదువు నేర్చుకుని తొలి ఉపాధ్యాయినిగా స్త్రీలకు విద్యనేర్పిన గురువు సావిత్రిభాయి పూలే అన్నారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు భర్తతో కలిసి సామాజిక ఉద్యమాన్ని నడిపారనీ, రచయితగా, సం ఘ సంస్కర్తగా, తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యుడు మీర్ రిజ్వాన్, బీసీ, ప్రజాసంఘాల నేతలు ఉప్పల సాంబశివరావు, కేశనకుర్తి శరత్ బాబు, బత్తుల ప్రసాద్, అన్నపురెడ్డి శ్రీనివాసరావు, చిర్ల కిషోర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ నటరాజ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం, ఆరుద్రోత్సవం





**విజయవాడ:** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం సాయంత్రం శ్రీ నటరాజ స్వామి, శ్రీ శివకామ సుందరీ దేవుల దివ్య కళ్యాణ మహోత్సవం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆరుద్రోత్సవ వేడుకలలో భాగంగా ఈ విశేష కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 7:00 గంటలకు శ్రీ నటరాజ స్వామి, శ్రీ శివకామ సుందరీ దేవిల దివ్య కళ్యాణ ఘట్టం ప్రారంభమైంది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, మంగళ వాయిద్యాల మోతతో శాస్త్రోక్తంగా ఈ జరిగింది. కళ్యాణం అనంతరం రాత్రి 10:00 గంటల నుండి 11:00 గంటల వరకు స్వామివారికి విశేష ఆరుద్రోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా నటరాజ స్వామి వారికి పంచామృత అభిషేకాలు, అత్యంత పవిత్రమైన అన్న అభిషేకం వేడుకగా జరిగాయి ఈ దివ్య కళ్యాణ మహోత్సవంలో దుర్గగుడి ధర్మకర్తృ మండలి అధ్యక్షుడు బొర్రా రాధాకృష్ణ (గాంధీ) తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. వారితో పాటు పాలక మండలి సభ్యురాలు రామాదేవి, దేవస్థానం అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసం ప్రతి ఏటా నిర్వహించే ఈ ఆరుద్రోత్సవ వేడుకల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# సావిత్రీబాయి పూలే ఆశయాలకు నేటి రూపం జగన్ విద్యా సంస్కరణలు

**ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి:** సావిత్రీబాయి పూలే ఆశయాలకు నేటి రూపం జగన్ విద్యా సంస్కరణలని ఎంపీ గురుమూర్తి బీసీ అన్నారు, సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కూడలిలో మహాత్మ సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి నగర మేయర్ శిరీషా తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రసంగిస్తూ, మహిళల సాధికారత, అందరికీ విద్య అనే మహోన్నత లక్ష్యాలతో సుమారు 200 సంవత్సరాల క్రితమే సావిత్రీబాయి పూలే అనేక సామాజిక అవరోధాలను ఎదుర్కొంటూ పోరాటం చేశారని గుర్తు చేశారు. మూఢనమ్మకాలతో నిండిన అప్పటి సమాజంలో మహిళలకు చదువు నేర్పేందుకు ఆమె చేసిన త్యాగం, జ్యోతిరావ్ పూలేతో కలిసి ముందుకు తీసుకెళ్లిన ఆశయాలు నేటి తరాలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. మహిళల విద్య కోసం సావిత్రీబాయి పూలే కలగన్న ఆశయాలకు ప్రతీకగా మహిళా విశ్వవిద్యాలయం ముందే ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఒక బ్యానర్ కొద్ది మందికే ప్రేరణనిస్తే, ఒక విగ్రహం తరతరాలకు కోట్ల మందికి స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బి.సి. సంఘర్షణ సమితికి, బి.సి. నాయకులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సావిత్రీబాయి పూలే స్ఫూర్తిని కొనసాగిస్తూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలను సమూలంగా మార్చారని ఎంపీ గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలల అభివృద్ధి, ఇంగ్లీష్ మీడియం విద్య, శుభ్రమైన తరగతి గదులు, తాగునీరు, యూనిఫార్ములు, పుస్తకాలు, 'అమ్మ ఒడి' వంటి పథకాలను అమలు చేశారని తెలిపారు. ప్రభుత్వాలు మారినా విద్యపై ఉన్న ఈ స్ఫూర్తి కొనసాగాలని, ప్రతి బిడ్డ మంచి చదువుతో ఉన్నత స్థాయికి ఎదగాలంటే అన్ని ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎంపీ మద్దిల గురుమూర్తి పిలుపునిచ్చారు.

# చెంగాలమ్మను దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు

**అన్నదానానికి రూ.6 లక్షల విరాళం**



**సూళ్లూరుపేట:** పట్టణంలోని ప్రసిద్ధ చెంగాలమ్మ ఆలయంలో నిర్వహించిన చండీయాగ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు భక్తిశ్రద్ధలతో విచ్చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో పాటు చెంగాలమ్మ ఆలయ అధికారులు సంప్రదాయ ఆలయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, వేమిరెడ్డి దంపతులు ఐ కేర్ క్యాంపులు, వికలాంగులకు వీల్‌చైర్స్ పంపిణీతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అలాగే పట్టణంలో సెంట్రల్ లైటింగ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కోరగా, ఆయన సంపూర్ణ అంగీకారం తెలిపారు. చెంగాలమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి వేమిరెడ్డి దంపతులు ఆరు లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయానికి నూతన సంవత్సర కానుకలు



**నర్సీపట్నం:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక శాఖాగ్రంథాలయానికి దాతలు సౌకర్యవంతమైన వస్తువులను అందజేసాశారు. మలిరెడ్డి రాఘవ కుమారి తమ తల్లిదండ్రులు మలిరెడ్డి సూర్యనారాయణమూర్తి, శ్రీమతి పద్మావతి దంపతుల జ్ఞాపకార్థం గ్రంథాలయంలో ఫైళ్లను భద్రపరచుకునేందుకు సుమారు రూ.7,500 విలువైన స్టీల్ బీరువాను గ్రంథాలయ అధికారిణి పి. దమయంతి కి అందజేశారు. రాఘవ కుమారి గతంలో కూడా శాఖాగ్రంథాలయానికి దేశ నాయకుల చిత్రపటాలను అందజేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అలాగే హైదరాబాద్‌లో నివసిస్తున్న గ్రంథాలయ అధికారిణి భర్తయొక్క చిన్ననాటి స్నేహితుడు నిట్టల శ్రీధర్ కూడా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఇప్పటికే అక్కడ ఏర్పాటు చేసిన మూడు సీసీ కెమెరాలను గమనించిన ఆయన భద్రతను మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఒక అదనపు సీసీ కెమెరా, మోనిటర్లను విరాళంగా అందజేశారు. శాఖాగ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడిన ఈ దాతలకు గ్రంథాలయ అధికారిణి పి. దమయంతి, పాఠకులు, యువతీ యువకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల సంక్షేమమే మా ఆశ, శ్వాస

**లక్షలాది ఉద్యోగ బలగమే మా ఆలోచనలు, కార్యాచరణకు శక్తి**

**ఉద్యోగుల సమస్యల పరిష్కారం వైపే మా అడుగులు**

**ఎనిమిది నెలల కాలంలో రూ. 13 వేల కోట్లు తెచ్చుకున్నాం**

**ఇదే స్ఫూర్తితో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల శ్రేయస్సుకు కృషిచేస్తాం**

**ఎన్‌జీజీవో జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ఉద్యోగులు**

**ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్**



**విజయవాడ:** ఉద్యోగుల సంక్షేమమే మా ఆశ, శ్వాస అని, లక్షలాది ఉద్యోగుల బలగమే తమ ఆలోచనలకు, కార్యాచరణకు శక్తిగా నిలుస్తోందని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం నగరంలోని గాంధీనగర్ ఏపీ ఎన్‌జీవో హోంలో జరిగాయి. ఈ సందర్భంగా ఓల్డ్ బస్టాండ్ నుంచి ఎన్‌జీవో హోంవరకు జరిగిన ర్యాలీకి జిల్లా నలుమూలల నుంచి భారీగా ఉద్యోగులు తరలివచ్చారు. ర్యాలీలో పాల్గొన్న ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఏపీ ఎన్‌జీజీవో ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేడు ఉద్యోగులు పొందుతున్న సౌకర్యాల్లో సింహభాగానికి సంఘ అవిరళ కృషి మాత్రమే కారణమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఎన్‌జీజీవో ఎప్పుడూ ముందడుగే వేస్తుందని.. వెనకకు చూసే ప్రసక్తే లేదని.. గత ఎనిమిది నెలల కాలంలోనే ప్రభుత్వంతో చర్చల ద్వారా రూ. 13 వేల కోట్ల మేర ప్రయోజనాలు సాధించగలిగామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో నూ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చైల్డ్ కేర్ లీవ్ సాధనతో పాటు డీఏ విడుదల, వైద్య సేవలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు, ఆర్‌టీసీ ఉద్యోగులకు పదోన్నతులకు సంబంధించిన సమస్యల పరిష్కారం వంటివి సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో మరో అడుగు ముందుకేసి ప్రధాన డిమాండ్లు సాధనకు కృషిచేస్తామన్నారు. 12వ పీఆర్‌సీ ఏర్పాటు, డీఏ బకాయిల విడుదల, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్, ప్రమోషనల్ ఛానల్, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టామని, త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీ నుంచి కూడా అసోసియేషన్‌లో ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గం ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉందని.. అలాంటి ఘన చరిత్ర కలిగిన జిల్లా శాఖలో సేవలందించిన ఎంతోమంది అగ్రనాయకులుగా ఎదిగారని.. ఇందుకు కారణం వారు ఉద్యోగులకు అందించిన సేవల్లో అంకితభావం చూపడమేనన్నారు. 200కు పైగా తాలూకా ఎన్నికలు పూర్తయి.. ఇప్పుడు జిల్లా శాఖలకు ఎన్నికలు జరుగుతున్నాయని, వచ్చే నెలలో రాష్ట్ర శాఖకు నోటిఫికేషన్ విడుదలవుతుందని.. ప్రజాస్వామ్య వాతావరణంలో కార్యవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయని విద్యాసాగర్ తెలిపారు. సంఘ ఐక్యతే తమ విజయానికి మూలమని, ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. జిల్లా కొత్త కార్యవర్గం.. ఉద్యోగుల ఆశలు, ఆశయాల సాధనకు కృషిచేసి, సంఘానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, జిల్లా శాఖ ఔన్నత్యాన్ని పెంచాలని చెబుతూ విద్యాసాగర్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

**జిల్లా శాఖ నూతన కార్యవర్గం**

ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా శాఖకు జరిగిన ఎన్నికల్లో17 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడం జరిగిందని... అధ్యక్షునిగా బి.సత్యనారాయణరెడ్డి (కోఆపరేటివ్), సహాధ్యక్షుడిగా వీవీ ప్రసాద్ (ఐ అండ్ పీఆర్), కార్యదర్శిగా పి.రమేష్ (జలవనరులు), కోశాధికారిగా బి.సతీష్ కుమార్ (ఆర్ అండ్ బీ), కార్యనిర్వాహక కార్యదర్శిగా బీవీ రమణ (వైద్య ఆరోగ్యం), ఉపాధ్యక్షులుగా వి.నాగార్జున (ఐటీఐ), ఎం.గోపాలకృష్ణ (పశుసంవర్ధక), జి.రామకృష్ణ (పశుసంవర్ధక), ఆర్.శ్రీనివాసరావు (రెవెన్యూ), షేక్ జానీపాషా (జీఎస్‌డబ్ల్యూఎస్), మహిళా సహాధ్యక్షురాలిగా కె.శివలీల (వైద్య ఆరోగ్యం), సంయుక్త కార్యదర్శులుగా ఎం.రాజుబాబు (రవాణా), సీహెచ్ దిలీప్ కుమార్ (కమర్షియల్ ట్యాక్స్), డి.విశ్వనాథ్ (రిజిస్ట్రేషన్), సీహెచ్ మధుసూధనరావు (పాలిటెక్నికల్), ఎం.శ్రీనివాసరావు (పంచాయతీరాజ్), మహిళా సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ శ్రీదేవి (ట్రెజరీ)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.జగదీశ్వరరావు ప్రకటించి.. నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. సహాయ ఎన్నికల అధికారిగా బి.జానకి, పర్యవేక్షకులుగా వి.సుబ్బారెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏపీ ఎన్‌జీవో మాజీ నాయకులు, జేఏసీ నాయకులు, నగర కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని అభినందనలు తెలిపారు.





# క్రీడలతో ఆరోగ్యం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**ఘనంగా ప్రారంభమైన ప్రభుత్వ ఉద్యోగుల గోదావరి క్రీడా ఉత్సవాలు**



**భీమవరం:** మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న గోదావరి క్రీడా ఉత్సవాలను శనివారం డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాజ్యోతి వెలిగించి ఘనంగా ప్రారంభించారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మండల, డివిజన్ స్థాయిల్లో విజేతలుగా నిలిచిన బృందాలు పాల్గొంటున్నాయి. క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, టెన్నిస్ కాయిట్, త్రో బాల్, క్యారమ్స్, షాట్ పుట్ తదితర 9 క్రీడాంశాల్లో మొత్తం 235 బృందాలు, 56 మంది అథ్లెటిక్స్ పోటీపడుతున్నారు. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్రీడాజ్యోతిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికి అందించగా, ఆయన దాన్ని వివిధ జిల్లా అధికారులకు అందిస్తూ తిరిగి కలెక్టర్‌కు అందించారు. ఇది ఐక్యత, క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించేలా సాగింది. అనంతరం క్రీడాకారులందరితో డిఎస్డివో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర పనిభారంతో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో క్రీడలు శారీరక, మానసిక ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు. శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడేలా, ఉద్యోగులకు ఆటవిడుపు కల్పించాలనే లక్ష్యంతో జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో గోదావరి క్రీడా ఉత్సవాలను రూపకల్పన చేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి క్రీడా ఉత్సవాలను తొలుత మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహించి, ప్రతిభ చూపిన బృందాలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామని చెప్పారు. ప్రతి ఉద్యోగి ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి క్రీడలను జీవన విధానంగా మలుచుకోవాలని సూచించారు. క్రీడలకు అధికారికంగా శ్రీకారం చుట్టేందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్రికెట్‌లో పాల్గొనగా, కలెక్టర్ బ్యాటింగ్ చేయగా చదలవాడ భరత్ బౌలింగ్ చేశారు. అనంతరం వాలీబాల్, టెన్నిస్ కాయిట్ పోటీలను కూడా స్వయంగా ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, ఆర్డీఓలు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ బానో, దాసిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

